ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్:
9440897445, 8074636674

శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | Friday 24 April 2026 | హైదరాబాద్ Hyderabad | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 30 | Vol.No 28 Issue No .30 | www.visionandhra.in

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

- మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం
- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



కోల్‌కతా,ఏప్రిల్23 : బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. మిగతా2లో..

## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



గజ్వేల్,ఏప్రిల్23 : సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ – సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ మిగతా2లో..

## కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్,ఏప్రిల్23 : కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా2లో..

## ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

- డబుల్ డెక్కర్ కారిడార్‌తో ట్రాఫిక్కు చెక్
- ప్రాజెక్ట్‌పై అధికారులతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్23 : ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ మిగతా2లో..

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది

- హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్23 : కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి మిగతా2లో..




## రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్
- భారీగా పోలింగ్ శాతం నమోదు

న్యూఢిల్లీ,ఏప్రిల్23 : దేశంలో కీలక రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడం విశేషంగా మారింది. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఈ సాయంత్రం 5గంటల వరకు తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. చెన్నైలో 81.34శాతం పోలింగ్ మిగతా2లో..

## కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

- ఆర్టీసీ సమ్మెపై కేబినేట్ భేటీలో ప్రస్తావన
- నేడు చర్చలు జరపాలని డిప్యూటి సిఎంకు ఆదేశం
- అనాలోచిత చర్యలకు పాల్పడవద్దని శ్రీధర్ బాబు వినతి



హైదరాబాద్,ఏప్రిల్23 :ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు మిగతా2లో..

## విద్యార్థుల రూపకల్పన చారిత్రాత్మకం

### గవర్నర్ చాన్స్‌లర్ అధ్యక్షతన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఉపకులపతుల సమావేశం



విజన్ ఆంధ్ర(23)హైదరాబాద్ : బోధనలో నాయకత్వం, నైపుణ్యాభివృద్ధి పరిశోధన ఆవిష్కరణలకు తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయాల ఉపకులపతుల సమావేశం గవర్నర్. చాన్స్‌లర్ అధ్యక్షతన జరిగింది, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయాలు ఉన్నత విద్యా భివృద్ధిలో చేస్తున్న కృషిని అభినందించి, తరతరాల విద్యార్థుల రూపకల్పనలో వాటి చారిత్రక పాత్రను గుర్తు చేశారు, రాష్ట్రంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి జిఆర్‌ఈ సుమారు 40% ఉండటం జాతీయ సగటుతో పోలిస్తే అధికమని, ఇది ఉన్నత విద్యలో విస్తరణకు రాష్ట్ర కట్టు బాటును ప్రతి బింబిస్తుందని, విశ్వ విద్యాలయాలు మిగతా2లో..

# రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

- ఎక్కడికక్కడే నిలిచిపోయిన బస్సులు
- బలవంతంగా నడిపేందుకు యత్నాలు
- పలుచోట్ల కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




హైదరాబాద్,ఏప్రిల్23 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా యాతన పడుతున్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా బస్సులను నడుపాలని చూస్తున్నది. అయినప్పటికీ ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కూడా కదలనీయలేదు. పోలీసులు బలవంతంగా ఆర్టీసీ కార్మికులను అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు మిగతా2లో..

## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి




హైదరాబాద్,ఏప్రిల్23 : తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మిగతా2లో..

## తెలంగాణ భవిష్యత్ కెసిఆర్‌కే సాధ్యం

- మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి



రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్2 : కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మిగతా2లో..

# బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే



- చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

కోల్‌కతా,ఏప్రిల్23 :పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు. ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్యత్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన మిగతా2లో..

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు
- వాహనాలు ఢీకొనడంతో మంటలు చెలరేగి 11మంది సజీవ దహనం



లక్నో,ఏప్రిల్23 :ఉత్తర్‌ప్రదేశ్ లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి మిగతా2లో..

## మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన


- ప్రతిష్టాత్మకమైన పీఎస్ఏను సందర్శించిన బృందం



అమరావతి,ఏప్రిల్23 : ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో మూడో రోజు గురువారం పర్యటిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎస్ఏను సందర్శించింది. పోర్టు నిర్వహణలో అత్యాధునిక సాంకేతికతను ఏ విధంగా వినియోగిస్తున్నారో మంత్రులు మిగతా2లో..

# గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు

- మరో రంగారెడ్డి కానున్న అనకాపల్లి
- పరిశ్రమల రాకతో మెండుగా ఉద్యోగావకాశాలు
- ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదు
- రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు





అనకాపల్లి,ఏప్రిల్23 : విశాఖకు ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పెరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో పర్యటించిన సీఎం.. రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఆర్టీసీ మిగతా2లో..

## రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పుర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. ఇప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా సమాచారం ప్రకారం, తమిళనాడులో సాయంత్రం 5 గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైంది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. మొత్తం 294 స్థానాలు ఉండగా తొలి విడతలో 152 సీట్లకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోని ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన మే 4 సోమవారం వెల్లడిస్తారు. ఆయా రాష్ట్రాల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని ఖచ్చితంగా ఇసి వెల్లడించనుంది. తమిళనాట మొత్తం 234 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రారంభం కాగా.. ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది

కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

## తెలంగాణ భవిష్యత్ కెసిఆర్‌కే సాధ్యం

మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన జగిత్యాల సభ తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావత్ తెలంగాణ ప్రజలకు జీవధార అని వెల్లడించారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు అని వివరించారు. కేసీఆర్, హరీష్‌రావు, అధికారులను కేసులో ఇరికించాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని అన్నారు. ప్రతి రోజు రేవంత్ రెడ్డికి కలలో కేసీఆర్ కనపడుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగపూర్‌లోని ఖాం ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ (÷ుజం÷ూ) పోర్ట్.. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమేటెడ్ టెర్మినల్‌గా రికార్డు సృష్టించబోతోంది. ఈ పోర్టులో అమలవుతున్న వినూత్న పద్ధతులను మంత్రుల బృందం ప్రత్యేకంగా అధ్యయనం చేసింది. పోర్టులో కంటైనర్లను ఒక చోటు నుంచి మరొక చోటికి తరలించడానికి ఉపయోగిస్తున్న డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల పనితీరును చూసి మంత్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారీ క్రేన్లను ఆపరేటర్లు నేరుగా కాకుండా.. రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించే విధానాన్ని పరిశీలించారు. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ వ్యవస్థల ద్వారా కార్యకలాపాలను ఎలా వేగవంతం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ అధ్యయన పర్యటనలో రాష్ట్ర మంత్రులు నారాయణ, బి.సి. జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

## కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం మీకు లభిస్తుందని మోడీ హామీనిచ్చారు. నేడు బెంగాల్లో మొదటి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. నేడు తమిళనాడులో కూడా జరుగుతున్నాయి. ఓటర్లందరికీ శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని మోడీ ఓటర్లను కోరారు. బెంగాల్ లో గత 50 ఏళ్లలో హింసను కనిష్ట స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదే అని మోడీ చెప్పారు. లేకపోతే, ఇక్కడ ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీయడం, దానిని ఆ తర్వాత ఆత్మహత్యగా చిత్రీకరించడం చేసేవారు. ఒకరకమైన గూండాల పాలన ప్రబలింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరోసారి నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి తాను హృదయపూర్వక అభినందలు తెలిపారు.

## రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి ఈరోజు తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల్లో 600 వందల బస్సులు నిలిచి పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికులు డిపోల ఎదుట ధర్నా చేపట్టారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో బస్సులు నడుపాలని చూడగా ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. రెండో రోజు సమ్మె కొనసాగు తుండగా తొర్రూరు డిపో వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. విధులకు రాని 21 మంది కార్మికులపై కేసు నమోదు చేశారు. సమ్మెలో పాల్గొనేందుకు డిపో వద్దకు వస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు.. కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు. నర్సంపేటలో ఓ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన నేపథ్యంలో సిఎం ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా తెలుస్తోంది. ఇదిలావుంటే ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించి... సమ్మె విరమించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాణాలు తీసుకునే అనాలోచిత చర్యలకు పాల్పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంతో కొత్త సమస్యలు వస్తాయని, ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలి కావొద్దని కోరారు. కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే చర్చలకు ముందుకు రావాలని కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. కార్మికులు ఆత్మనిబ్బరంతో ఉండాలని... ప్రభుత్వం తో చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మరోవైపు.. ఈయూ ఆఫీసులో ఆర్టీసీ జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి తదుపరి కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 24న అన్ని డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శన, 25న అన్ని డిపోల్లో వంటవార్పు, 26న జిల్లాల్లో ఆర్టీసీ సంఘాల కార్మిక కవాతు, 27న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల అందజేత, అన్ని డిపోల్లో బతుకమ్మలతో మహిళా ఉద్యోగుల నిరసన, 29న డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలు ఉంటాయన్నారు.

## ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సంకల్పించిందని మంత్రి అన్నారు. సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ - విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్‌హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ ప్రక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని కృష్ణ ప్రసాద్ తెలిపారు. కింద సర్వీస్ రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి,పైన మెట్రో రైలు నిర్మాణం నేపథ్యంలో సాంకేతికంగా పిల్లర్ ఫౌండేషన్,స్ట్రక్చర్స్, మెట్రో స్టేషన్స్ వంటి అంశాలపై చర్చించారు. పూర్తి నాణ్యతతో బలమైన పిల్లర్లు, రెగ్యులర్ ఎలివేటెడ్ కారిడార్ కంటే పటిష్టంగా,వెడల్పుగా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్లు నిర్మించాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ నేపథ్యంలో ఒకే వర్క్ ఏజెన్సీ నిర్మాణ పనులు చేపడితే సమన్వయలోపం లాంటి ఇబ్బంది లేకుండా..త్వరగా పూర్తి చేసేందుకు వీలుగా ఉంటుందనే అభిప్రాయం మంత్రి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు మానిటరింగ్ చేయడానికి వీలుగా ఉంటుందనీ,పనులు కూడా సమాంతరంగా జరుగుతాయని మంత్రితో అధికారులు తమ అభిప్రాయాలను చెప్పారు. మంత్రి సూచన మేరకు అందుకు అనుగుణంగా చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్ మోహన్ ప్రాజెక్ట్ కన్సెంట్ ఇచ్చేందుకు అంగీకరించారు. కన్‌స్టలెన్సీని పిలిచి డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారు చేయాలని నిర్ణయించారు. అధికారులు తమ స్థాయిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేస్తే.. వచ్చే వారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వెంటనే ప్రారంభించేలా విజ్ఞప్తి చేస్తానని చెప్పారు.

## విద్యార్థుల రూపకల్పన చారిత్రాత్మకం

కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని గవర్నర్, చాన్స్‌లర్ ఉద్ఘాటించారు, ఉప కులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలవాలని, పండితుడిగా, గురువుగా ప్రతిభ కనబర్చిన, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ప్రభుత్వం మరియు విద్యాశాఖతో సమన్వయాన్ని బలోపేతం చేసి నిధుల సమీకరణ, కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్రమాల అమలులో చురుకైన భాగస్వామ్యం అవసరమని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, సేంద్రీయ విత్తనాల రంగాల్లో ప్రత్యేక పరిశోధనా కేంద్రాల స్థాపన ద్వారా పరిశోధన, ఆవిష్కరణలను బలోపేతం చేయాలని, గ్లోబల్ పోటీ సామర్థ్యం, ప్రతిభ వలస వంటి అంశాలపై దృష్టి పెట్టాలని, ఈసందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫ్ డా. వి బాలకిష్టా రెడ్డి, గవర్నర్, చాన్స్‌లర్ మరియు ఉప కులపతులను స్వాగతిస్తూ, రాష్ట్ర ఉన్నత విద్యా రంగంలో ఇటీవల చేపట్టిన కార్య క్రమాలపై సంక్షిప్త వివరణ ఇచ్చారు, గత సంవత్సరంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి అకాడమిక్ పునర్వ పునర్వ్యవస్థీ కరణ, సంస్థాగత సామర్థ్య వృద్ధి, నైపుణ్యా భివృద్ధి, అంతర్జాతీయ సహకారం వంటి కీలక రంగాల్లో లక్ష్యో ద్దేశ్యంతో చర్యలు చేపట్టిందని తెలిపారు, ఉప కులపతులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు, అంతర్జాతీయ విద్యా సంస్థలతో నిరంతర అనుసంధానం ద్వారా విద్య ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే సహకార వాతావరణం ఏర్పడిందని, బహు శాఖీయ మరియు ఆధునిక కోర్సుల ప్రవేశ పెట్టడం జాతీయ స్థాయి ర్యాంకింగ్ వ్యవస్థల బలోపేతం, నైపుణ్య ధృవపత్రాల ప్రోత్సాహం, డిజిటల్ వేదికల విస్తరణ వంటి కార్యక్రమాలను వివరించారు, సమగ్రత పార దర్శకత పాలనలో మెరుగు దలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు, జాతీయ మరియు అంతర్జాతీయ భాగ స్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య మరియు పరిశోధనలో అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్లు, రాబోయే నెలల్లో సంస్కరణలను వేగవంతం చేయడంపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, ప్రతి ఉప కులపతి తమ విశ్వ విద్యాలయాల విజయాలు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికలపై వివరాలు సమర్పించాలని కోరారు, సమావేశంలో ఉపకుల పతులందరూ తమ విశ్వ విద్యాలయాల ప్రత్యేకతలు, విజయాలు, సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణపై ప్రజెంటేషన్లు ఇచ్చారు, వ్యవసాయ విశ్వ విద్యాలయం రైతుల కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని, ఉద్యాన వన విశ్వ విద్యాలయం రాష్ట్రంలో ఉద్యానవన అభివృద్ధి దిశలో తన దృష్టిని చర్చలు అకాడమిక్ నాణ్యత మెరుగుదల, పరిశోధన బలోపేతం, ఉపాధి అవకాశాల పెంపు, జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యూహాల రూపకల్పనపై కేంద్రీకృత మయ్యాయి అన్నారు, ఈ కార్యక్రమంలో గవర్నర్ , చాన్స్‌లర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపొందించిన, విజన్ నుండి ఇంపాక్ట్ వరకు టీజిసిహెచ్ యొక్క ఇటీవలి ఉన్నత విద్యా సంస్కరణలు అనే నివేదికను ఉప కులపతుల సమక్షంలో విడుదల చేశారు, సమావేశ అనంతరం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి, గవర్నర్ చాన్స్‌లర్ మరియు ఉపకుల పతులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ. పురుషోత్తం, వైస్ చైర్మన్ ×× ప్రొఫెసర్ ఎస్.కె. మహ్మూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తోపాటు, రాష్ట్ర విశ్వ విద్యాలయాల ఉపకుల పతులు ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, కాకతీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ యాదగిరి రావు, తెలంగాణ విశ్వ విద్యాలయం, ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, పాలమూరు విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, సాతవాహన విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ నిత్యానందరావు, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయ శ్రీ టి. కిషన్ కుమార్ రెడ్డి, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ టి. గంగాధర్, జేఎన్ఏఎఫ్ఏయూ ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, డా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అల్‌డాస్ జనయ్య, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ డా. డి రాజిరెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన వన విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ వి. జ్ఞానప్రకాశ్, పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయ డా కె.రమేష్ రెడ్డి, కాళోజి నారాయణ రావు ఆరోగ్య శాస్త్రాల విశ్వ విద్యాలయ మరియు ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రొఫెసర్ గోవర్ధన్ ఆర్‌జీయూకేటీ, బాసర పాల్గొన్నారు

## గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు

బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని.. అన్ని బస్సులను ఏసీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లా చేస్తామని అన్నారు. ఈ జిల్లాను అదృష్టం వరించిందని.. భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దేశంలోనే అనకాపల్లి నంబర్‌వన్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అదరగొడుతోందని, దేశంలోనే నంబర్ వన్ జిల్లాగా తయారవుతుందని తెలిపారు. రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ నిర్మిస్తున్న క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇటీవలే రూ.1.36 లక్షల కోట్లతో ఆర్సెలర్ మిత్తల్ స్టీల్ కంపెనీకి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. అత్యంత వెనుకబడిన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలో ధనిక జిల్లాగా మారింది. ఇప్పటికే విశాఖలో పూర్తిగా పరిశ్రమలు వచ్చాయి. ఇకపై ఏ పెట్టుబడులు వచ్చినా అనకాపల్లి జిల్లాకే వస్తాయి. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా చేసే బాధ్యత నాది. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాంబిల్లిలోని సోలార్ ఇన్‌ఘాట్ వేఫర్ ఉత్పత్తితో విదేశాలపై ఆధారపడే పరిస్థితి పోతుంది. ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్ కలల సాకారానికి ఇదే నిదర్శనం అన్నారు. ఇటీవలే ఆర్సెలార్ స్టీల్ కంపెనీ వచ్చిందన్నారు. ఉత్తరాంధ్రకు ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని.. ఇక ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం అన్నారు. ఉద్యోగాల కోసం ఏపీకి రావాల్సిన పరిస్థితి తీసుకొస్తామని తెలిపారు. ఏడాదిలోగా ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు తీసుకొస్తామన్నారు. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా అవినీతే జరిగిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. 2019-24 మధ్య ఏపీలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని వైసీపీ కుప్పకూల్చిందని మండిపడ్డారు. జగన్ పాలనలో విద్యుత్ ఛార్జీలు పెంచారని.. ఉచితంగా కరెంట్ వచ్చే సోలార్‌ను వినియోగించుకోలేదన్నారు. విద్యుత్ సంస్థలపై రూ.12 వేల కోట్ల భారం మోపారన్నారు. వైసీపీ హయాంలో పరిశ్రమలు వెనక్కిపోయాయని సీఎం అన్నారు. సొంత బాబాయ్‌నే చంపిన చిల్లర పార్టీ వైసీపీ అంటూ మండిపడ్డారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని చెప్పారని.. పోస్టుమార్టం తర్వాత గొడ్డలిపోటుగా తేలిందన్నారు. వాళ్లే నేరం చేసి.. ఆ పాపాన్ని తమపై మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మనం నేరస్తులతో రాజకీయం చేస్తున్నాం' అని సీఎం వ్యాఖ్యానించారు. 'ఏపీ పునర్‌నిర్మాణం చేస్తామని చెప్పాం.. చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలు తమపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పామన్నారు. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి జరగాలని.. సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతులే కరెంట్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి రావాలని చెప్పుకొచ్చారు. రెండుమూడేళ్లలో 40 లక్షల ఇళ్లకు రూఫ్‌టాప్ కరెంట్ అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏపీకి ఇప్పటికే రూ.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయని.. 22 నెలల్లో 800కి పైగా ప్రాజెక్టులు వచ్చాయని సీఎం తెలిపారు. రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు ఉచితంగా ఇస్తామని తెలిపారు. 'ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకోండి.. రాయితీ ఇస్తాం' అని ప్రకటించారు. 23 లక్షల మంది రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, 22 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. రూ.4 వేల కోట్లకుపైగా ట్రూడౌన్ ఛార్జీల భారం తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 2000లోనే విద్యుత్ రంగ సంస్కరణలు మొదలుపెట్టాం. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ రంగం కుప్పకూలింది. ఉచిత సోలార్ కరెంటు వాడకుండా రూ.9వేల కోట్లు చెల్లించారు. విద్యుత్ సంస్థలపై రూ.1.12 లక్షల కోట్లు భారం మోపారు. విద్యుత్ ఛార్జీలు తొమ్మిదిసార్లు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్ల భారం మోపారు. కేంద్రం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా సాగుతుంటే.. ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తోంది. గ్రీన్ ఎనర్జీ వల్ల రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 22 నెలల వ్యవధిలో 117 ప్రాజెక్టులు క్లియర్ చేశాం. రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం 4.76 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. ఇప్పటికే 160 గిగావాట్లలో 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ తయారీకి అనుమతులు మంజూరు చేశాం. గ్రీన్ ఎనర్జీలో ఎన్టీపీసీ రూ.1.85 లక్షల కోట్లు ఖర్చు పెట్టబోతోంది. వచ్చే ఏడాది ఈ పనులు కూడా ప్రారంభమవుతాయి. త్వరలో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తున్నాం. వెయ్యికిపైగా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. త్వరలో మరో 444 ఎలక్ట్రిక్ బస్సులు వస్తాయి. మూడేళ్లలో 5 వేలకుపైగా ఛార్జింగ్ స్టేషన్లు వస్తాయి. రాబోయే రోజుల్లో ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్‌వే వస్తాయని చంద్రబాబు అన్నారు.

## కల్లుగీత కార్మికులకు రక్షణ కవచాలు పంపిణీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి జిల్లా: 23 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు, కల్లు గీత కార్మికుల కోసం రక్షక కవచం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి జీవిత విధానం, ఆయన చేసిన త్యాగాలు, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే కల్లు గీత కార్మికుల భద్రత ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, వారికి అవసరమైన రక్షణ పరికరాలు వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ , బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర , సంబంధిత అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య , వై చైర్మన్, కౌన్సిలర్లు గౌడ సంఘం సంఘాలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### సాదాబైనామా పరిష్కారంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ఏప్రిల్23(విజన్ ఆంధ్ర):గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సాదాబైనామా ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు న్యాయం చేయడం, వారి హక్కులను రక్షించడం, భూ రికార్డులను సక్రమంగా నమోదు చేయడం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టు లో పెడతామని ప్రభుత్వం హుకుం జారీ. అవుట్సోర్సింగ్ డ్రైవర్ల ను అడ్డుకున్న జెఏసీ నాయకులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర) 23 ఏప్రిల్ జిల్లా కేంద్రంలో రెండవ రోజు ఆర్టీసీ సమ్మె కొనసాగుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కాంట్రాక్టర్ల పై ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తుంది. దీంతో ఆర్టీసీ కాంట్రాక్టర్లు బస్సులను నడిపించే ప్రయత్నంలో ఔట్సోర్సింగ్ గా చేస్తున్నటువంటి డ్రైవర్లను కండక్టర్లను సమ్మె సమయంలో తప్పకుండా డ్యూటీ చేయాలని అవుట్సోర్సింగ్ సిబ్బందిపై ఒత్తిడి తేవడంతో చేసేది లేక సంబంధిత ఆర్టీసీ డిపో వద్దకు విధులు నిర్వహించేందుకు వచ్చినటువంటి ఔట్సోర్సింగ్ డ్రైవర్లను కండక్టర్లను అక్కడ సమ్మె చేస్తున్నటువంటి ఆర్టీసీ జేఏసీ నాయకులు మరియు నాయకురాలు వారిపై తిట్ల పురాణం చేసుకుంటూ వారిని అడ్డుకోవడం జరిగింది. వారు వెంటనే తిరిగి వారి ఇండ్లలోకి వెళ్లిపోవడం జరిగింది ఈ విధంగా సమ్మె సమయంలో ఆర్టీసీ జేఏసీ ఉద్యమాన్ని నేరుగార్చే విధంగా ప్రభుత్వం చేస్తుంది ఇది దుర్మార్గపు చర్య అనే ఆర్టీసీ జేఏసీనాయకులు పేర్కొన్నారు. మాకు ప్రభుత్వం నుండి ఒక నిర్ధిష్టమైన ప్రకటన వచ్చే వరకు మేము ఈ సమ్మెను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## అనుకున్నది సాధించడమే భగీరథునిణ వ్యక్తిత్వం

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : భగీరధుడు మహా జ్ఞాని అని పరోపకారానికి ఆయన పెట్టింది పేరని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజశ్రీ భగీరథ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భగీరథుడు ఎంత కష్టానైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వ్యక్తిత్వం కల మహా వ్యక్తి అని కలెక్టర్ కొనియాడారు. ఎవరైనా కఠోర పరిశ్రమ చేసిన దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని మనం చెప్పుకుంటామని కలెక్టర్ తెలిపారు. జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిపిఓ జయసుధ, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే లక్ష్యం

### సి ఏం ఆర్ మాల్‌లో షీ టీమ్ అవగాహన కార్యక్రమం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) షీ టీమ్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సి ఏం ఆర్ షాపింగ్ మాల్‌లో మహిళలు మరియు అమ్మాయిల భద్రతపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డయల్ 112, టి ▪ సేఫ్ యాప్ వినియోగం, అలాగే మహిళలు మరియు అమ్మాయిలపై జరుగుతున్న నేరాల నుంచి రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షీ టీమ్ ఎస్ ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ, మహిళలు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అలాగే ఉద్యోగులు కస్టమర్లతో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలని సూచించారు. డయల్ 112 ద్వారా పోలీస్, ఫైర్, అంబులెన్స్, మహిళా మరియు బాలల సేవలకు సంబంధించిన అత్యవసర సహాయం పొందవచ్చని వివరించారు. టి ▪ సేఫ్ ం-యాప్ ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చని, ఈ యాప్ ద్వారా పోలీసులు మొత్తం ప్రయాణాన్ని మానిటర్ చేస్తారని తెలిపారు. అలాగే, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్‌ను నిర్భయంగా సంప్రదించాలని, 8712682121 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎ ఎస్ ఐ నాగయ్య, సి ఎం ఆర్ షాపింగ్ మాల్ సూపర్వైజర్ సతీష్, సిబ్బంది, షీ టీమ్ కానిస్టేబుల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ఏప్రిల్23(విజన్ ఆంధ్ర): జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్డీఓలు, తహసీల్దార్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 78 శాతం పురోగతి నమోదైందని, దీన్ని త్వరితగతిన 100 శాతానికి చేర్చాలని సూచించారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా వృద్ధులు, మారిన ఓటర్లు, మరణించిన వారి వివరాలను సరైన విధంగా సవరణ చేయాలన్నారు. కొత్తగా ఓటర్లను చేర్చడం, తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బీఎల్వోలు తమ పరిధిలో ఇంటింటి సందర్శనలు నిర్వహించి, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, పేర్లలో ఉన్న తప్పులను సరి చేయాలని తెలిపారు. ముఖ్యంగా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉన్న డేటాను సమగ్రంగా సమీక్షించాలన్నారు. పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. డేటా ఖచ్చితత్వం కోసం పుట్టిన తేదీ, వయసు వంటి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, పునరావృత పేర్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి,



జిల్లాలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌పై భారత ఎన్నికల సంఘం ఇచ్చిన నియమనిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. మ్యాపింగ్ చేయని ఓటర్లను నిర్దిష్ట సమూహాలుగా వర్గీకరించాలని, మరణించిన, శాశ్వతంగా తరలి వెళ్లిన ఓటర్లను ఫారం-7 తొలగింపు కింద తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. అన్ని వార్డులలో, మున్సిపల్ కార్యాలయాలు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టిఏ కార్యాలయాలు, కలెక్టరేట్ సేవా కేంద్రాలు, కళాశాలల్లో ప్రత్యేక మ్యాపింగ్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. వర్గీకరణకు ముందు తాళం వేసిన ఇళ్లను మూడు సార్లు తప్పనిసరిగా సందర్శించాలన్నారు. నిర్దిష్ట సమయ స్లాట్‌లతో మ్యాపింగ్ కార్యకలాపాల కోసం గ్రామ సభలను ఉపయోగించుకోవాలని, గిరిజన నివాస ప్రాంతాలు, తండాల్లో రోల్-వాకింగ్ పద్ధతిని అమలు చేయాలన్నారు. ప్రజా సంబంధాల ధృవీకరణ కోసం అంగన్‌వాడీ, పాఠశాల రికార్డులను ఉపయోగించాలని, వివాహిత మహిళా ఓటర్లకు సహాయం చేయడానికి స్వయం సహాయక బృందాలను సమీకరించాలన్నారు. డేటా నిర్వహణ, పర్యవేక్షణ కోసం (కలెక్టరేట్)లో రోజువారీ డాష్ బోర్డ్‌ను నిర్వహించాలని, బీఎల్ఓ ల వారీగా మ్యాప్ చేయని ఓటర్ల జాబితాలను జారీ చేయాలన్నారు. ప్రతి షెడ్యూల్డ్ గ్రామ సభలో 20 నిమిషాల ప్రత్యేక మ్యాపింగ్ సమయాన్ని కేటాయించాలని, ఆ గ్రామానికి చెందిన 2002 ఓటర్ల జాబితాను ముద్రించి, ప్రజలు చదువుకోవడానికి వీలుగా నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. తండాలు, గిరిజన నివాస ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సేకరణలో భాగంగా "రోల్-వాకింగ్" చేసి, బిఎల్ఓ, అంగన్‌వాడీ కార్యకర్త (లేదా) ఆశా కార్యకర్తతో కలిసి, ఆ పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన 2002 ఓటర్ల జాబితా ముద్రిత ప్రతిని పట్టుకొని, "మ్యాపింగ్ రిజిస్టర్" ద్వారా మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏప్రిల్-మే నెలల్లో జరిగే తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలను మ్యాపింగ్ టచ్ పాయింట్‌లుగా ఉపయోగించాలని, వారి తల్లిదండ్రుల ద్వారా 18-21 సంవత్సరాల వయసు గల మొదటిసారి ఓటు వేసే ఓటరు వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవాలని, ప్రతి ఇంటికి సంబంధించిన తల్లిదండ్రులు-పిల్లల సంబంధాలను కలిగి ఉండే అంగన్‌వాడీ రిజిస్టర్లను, తదుపరి బీఎల్ఓ సందర్శనకు ముందు సూపర్‌వైజర్ మ్యాప్ చేయని జాబితాలతో సరిపోల్చి చూడాలన్నారు. ప్రతి మ్యాపింగ్ నమోదుతో పాటు, ఓటరు సంతకం చేసిన సహాయక సంబంధ ప్రకటన జత చేయాలని, దీనిని రుజువుగా బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, అన్ని మండలాల తహసీల్దార్లు, తొర్రూరు, సిద్దిపేట తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె ఉద్రిక్తతల మధ్య డ్రైవర్ ఆత్మహత్యాయత్నం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి నిరవధిక సమ్మె జరుగుతున్న విషయము విధితమే ఈరోజు తొందరపాటు చర్యగా నర్సంపేటలో జరిగిన సంఘటన అందర్నీ కలవరపరిచిందని చెప్పుకోవచ్చు ఆర్టీసీ ఆర్టీసీ నాయకులు చేస్తున్న 31 డిమాండ్లకు గాను ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 29 డిమాండ్లను ఒప్పుకోవడం జరిగింది కేవలం రెండు డిమాండ్ల కొరకు సంపూర్ణంగా బంధు నిర్వహించడం చాలా బాధాకరమని కొంతమంది మేధావులు అంటున్నారు గతంలో 55 రోజులు సమ్మె చేసినప్పటికీ చివరికి ఏమి సాధించలేని వీరు ఈరోజు మధ్యాహ్నం ఒక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడం చాలామందిని కలవరపరిచిందని చెప్పుకోవచ్చు ఇకనైనా ధైర్యంతో కొట్లాడి హక్కులను సాధించాలి కానీ ఇట్లాంటి పిరికిపంద చర్యలు చేసుకోవడం మూలంగా మీ యొక్క కుటుంబాలు రోడ్డునప్పుడే అవకాశాలు ఉన్నాయని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారువ్యక్తం కావున సమ్మె పేరుతో కాలయాపన చేసే కంటే ఉద్యోగం చేసుకుంటూ కొట్లాడం మేలు అని జనాలు అనుకుంటున్నారువరంగల్ జిల్లా, నర్సంపేట:రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె ఉద్రిక్తతల మధ్య వరంగల్ జిల్లాలో సంచలన ఘటన చోటుచేసుకుంది. నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ శంకర్ గౌడ్ తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సమ్మె నేపథ్యంలో ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరుతూ, ఆయన తనపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. ఈ ఘటనను గమనించిన సహచరులు మరియు స్థానికులు వెంటనే స్పందించి ఆయనను అడ్డుకొని ప్రాణాపాయం నుంచి కాపాడారు. తీవ్ర గాయాలపాలైన శంకర్ గౌడ్‌ను వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆందోళన మరింత పెరిగింది. సమ్మె కొనసాగుతున్నసమయంలో ఈ సంఘటన ప్రాధాన్యతసంతరించుకుంది. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### భగీరథ మహర్షి పట్టుదల సేవాభావం ప్రతి ఒక్కరికి ఆదర్శం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్సీ కూచ్చుకుళ్ళ దామోదర్ రెడ్డి,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 23కలెక్టరేట్‌లో నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మహర్షి భగీరథుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. భగీరథ మహర్షి పట్టుదల, సేవాభావం ప్రతిఒక్కరికీఆదర్శప్రాయమని కలెక్టర్ పేర్కొన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి గంగానదిని భూమికి తెచ్చిన మహనీయుడిగా భగీరథుని చరిత్రలో నిలిచిపోయారని అందుకే గొప్ప ప్రయత్నాలను 'భగీరథ ప్రయత్నం'గా పిలుస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. లక్ష్యం పట్ల అంకితభావం, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని భగీరథుని జీవితం యువతకు గొప్ప సందేశమని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది భగీరథ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని, ఈ వేడుకల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని భగీరథుని ఆశయాలకు అనుగుణంగా సమాజంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ. భగీరథుడు భూమిపైకి గంగను తెచ్చిన మహనీయుడని, వారి త్యాగనిరతి, పట్టుదల ఆదర్శనీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భగీరథుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సగర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సగర కుల సంఘాల ప్రతిపాదనలను ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, సానుకూలంగాస్పందించారు. నాగర్ కర్నూల్ పట్టణంలో అందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. సగర కుల సంఘ నాయకులు వక్తలు మాట్లాడుతూ భగీరథుని స్మరిస్తూ, విగ్రహాన్ని సగరకుల భవనాన్ని ఏర్పాటుకు, కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు,సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు సాగర్,18వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ సాగర్ సాగర సంఘం నాయకులు అల్లం రాముడు ,సీనియర్ జర్నలిస్టు సాయిలు సాగర్, లక్ష్మణ్ సాగర్ ,టౌన్ అధ్యక్షులు బాలయ్యసాగర్ ,బంగారయ్య సాగర్ ,సూరంపల్లి సుధాకర్ సాగర సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన ఆర్టీసీ బందు ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులపై ఎందుకింత వివక్ష. ఆర్టీసీ జెఏసీ



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 23భూపాలపల్లి డిపో ముందు రెండవ రోజు ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ప్రతినెల 350 కోట్లు కోత విధించకుండా చెల్లించాలి (ప్రభుత్వం ఇవ్వవలసిన పాత బకాయిలు సుమారు 2 వేల 500 కోట్లు వెంటనే విడుదల చేయాలి).ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి / బెడ్ విన్నర్ స్కీంలో పనిచేస్తున్నవారందరిని రెగ్యులర్ చేయాలి, ఈ పోస్టులను పర్మినెంట్ ఉద్యోగాల కింద భర్తీ చేయాలి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలి/గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ఆర్టీసీ జెఏసీ నాయకులు రెండవ రోజు సమ్మె చేస్తున్నా పట్టించుకోవడంలో విఫలం చెందింది. ఆర్టీసీ కాంట్రాక్టర్ల ద్వారా అవుట్సోర్సింగ్ లో డ్రైవర్లను, కండక్టర్ లను నియమించుకొని సమ్మె విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తా ఉన్నది దీనికి మా ఆర్టీసీ కార్మికులు భయపడేది లేదు మా డిమాండ్స్ మొత్తం చర్చల ద్వారా ఒప్పుకొని ఆర్టీసీ ని కాపాడే విధంగా ప్రభుత్వం ముందుకు రావాల్సిందిగా కోరుచున్నాము లేదంటే రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. అవసరమైతే వంట వార్పు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా యొక్క న్యాయమైన కోరికలు తీర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని గుర్తు చేశారు.

## మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధంచేసిన బిజెపి నాయకులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి 23,(విజన్ ఆంధ్ర )భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ని ఉగ్రవాది అని సంబోధిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే చేసిన వాక్యాలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ(బీజేపీ ) ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ఐబి చౌరస్తాలో కార్గే దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మంచిర్యాల కార్పొరేషన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, గర్మిళ్ల జోన్ అధ్యక్షులు రాజు కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఒకవైపు నరేంద్ర మోడీ గొప్పతనాన్ని చాటి చెబున్నారని, ప్రపంచ దేశాలలో భారత దేశం నరేంద్ర మోడీ సారాధ్యంలో అగ్రగామిగా ఎదుగుతూ ఉంటే, దీనిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ప్రెస్ మీట్ లో నరేంద్ర మోడీని ఉగ్రవాది అని సంబోధిస్తూ చేసిన వ్యాఖ్యలను తమ పార్టీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నరేంద్ర మోడీని విమర్శించడం అంటే దేశ ప్రజలను అవమానించినట్లేనని, కాంగ్రెస్ పార్టీ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు మూడుసార్లు కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించినా కూడా కాంగ్రెస్ పార్టీకి సిగ్గులేదన్నారు. మీరు బిజెపి మీద మరియు నరేంద్ర మోడీ మీద ఎంత బురద చల్లితే అంతా కమలం వికసిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కుర్రే చక్రవర్తి ,నాయకులు పల్లి రాకేష్, కర్రే లచన్న ,రెడ్డిమల్ల అశోక్ , మొరడికొండ శ్రీనివాస్ ,పచ్చ వేంకటేశ్వర్లు,రౌతు వెంకటేశం ,మీనా సూరీ ,కావేటి మనీష్ ,రవీందర్ యాదవ్ ,మణికంఠ , సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో మమేకమైన జీవనంతోనే ఆనందం

## –ప్రతి రోజూ 'ఎర్త్ డే'గా మారుస్తున్న వేదకుమార్ మణికొండ

వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో కలిసి ఎర్త్ డే సందర్భంగా చెట్లను నాటుతున్న వేదకుమార్ మణికొండ



హైదరాబాద్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్, బాలారణ్య(సంప్రదాయ వ్యవసాయ క్షేత్రం)వ్యవస్థాపకులు మణికొండ వేదకుమార్ అన్నారు. ఎర్త్ డే సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లోని బాలారణ్య నేచర్ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణ పట్ల తన అంకితభావాన్ని మరోసారి ప్రతిష్ఠాత్మకంగా వ్యక్తం చేశారని బాలారణ్య క్షేత్ర ప్రతినిధి తలారి స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాలి, నీరు, భూమి వంటి సహజ వనరులను కాపాడటం మన కర్తవ్యం అని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వాన్ని అందించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ క్షేత్రంలో పెంచుతున్న చెట్లను ప్రేమతో కౌగిలించుకుని, వాటితో సంభాషిస్తూ ప్రకృతిపై తన ఆప్యాయతను వ్యక్తం చేశారని, అలాగే చెట్లతో పాటు పశువులు, జంతువులతో కూడా అనుబంధాన్ని పెంపొందిస్తూ, వాటికి అవసరమైన ఆహారాన్ని అందించి జీవరాశుల పట్ల ప్రేమను ప్రతిఫలింపజేశారని తెలిపారు. ఆవులు, గుర్రాలు, వాటి పిల్లలతో మమేకమై జీవించడం ద్వారా 'ప్రకృతి–మానవ' సంబంధాన్ని మరింత బలపరిచారని చెప్పారు. ఎర్త్ డే కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ కూలీలతో కలిసి అనేక రకాల మొక్కలను నాటారని, కూలీలతో సమానంగా పనిచేస్తూ, వారి నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమిష్టి కృషికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. బాలరాణ్య అభివృద్ధి దిశగా పలు రకాల వృక్షాలను నాటడం ద్వారా పర్యావరణ సంరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను సేకరించి, వాటిని శాస్త్రీయంగా పారవేయడం ద్వారా భూమి కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. తన క్షేత్రంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# హరిత హారశీ కి హారతి ఇచ్చిందేవరు


## వీర్లపల్లిలో ఏడేళ్ల కష్టం బూడిదపాలు!

## ఈ ఘాతుకానికి పాల్పడ్డవారిని చట్టపరంగా శిక్షించాలి

## వీర్లపల్లి గ్రామ సర్పంచ్ పాండు











రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర):ఒకవైపు పెరుగుతున్న ఎండలు, కాలుష్యంతో ప్రపంచం వణికిపోతుంటే.. మరోవైపు పచ్చని ప్రకృతిని చూసి ఓర్వలేక కొందరు అమానుషానికి ఒడిగట్టారు. ఏడేళ్ల పాటు అల్లారుముద్దుగా పెంచిన 'హరితహారం' చెట్లను జెసిబిలతో నిర్దాక్షిణ్యంగా పెకిలించి వేశారు. వివరాల్లోకి వెళితే సుమారు ఏడు సంవత్సరాల క్రితం పర్యావరణ పరిరక్షణ కోసం షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలోసుమారు 3 వేల మొక్కలను నాటారు. అవి ఇప్పుడు పెరిగి పెద్దవై గ్రామానికి చల్లని నీడను, స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయి. అయితే, తాజాగా కొందరు వ్యక్తులు గ్రామ సర్పంచ్ కు తెలుపకుండా ఎటువంటి సమాచారం లేకుండానే దాదాపు అర ఎకరంలో ఏపుగా పెరిగిన ఈ చెట్లను జెసిబిలతో ధ్వంసం చేయడం జరిగింది. ఎంతో కష్టపడి పెంచిన చెట్లను ఇలా కళ్లముందే నాశనం చేస్తుంటే గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఏడేళ్ల శ్రమ ఒకే రోజులో నేలమట్టం కావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయల ప్రజా ధనంతో నాటిన మొక్కలను నాశనం చేసి ప్రజాధనాన్ని నిర్వీర్యం చేయడం ఏంటని ఆ హక్కు ఎవరిచ్చారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. సర్పంచ్ పాండు ఈ ఘాతుకంపై స్థానిక సర్పంచ్ పాండు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రితం హరితహారం లో భాగంగా ఈ చెట్లను నాటడం జరిగిందని అవి ఇప్పుడు పెద్దదై స్వచ్ఛమైన గాలిని అందుస్తున్నాయని కానీ కొంతమంది స్వార్థం తో వాటిని ధ్వంసం చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. ధ్వంసమైన చెట్లను నేను స్వయంగా పరిశీలించాను. గ్రామ సర్పంచ్ అయినా నాకు తెలియకుండా కావాలని కొంతమంది ఈ పని చేశారాని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ పనికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే, వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఎవరైతే ఈ చర్యలకు పాల్పడ్డారో వారే స్వయంగా మళ్ళీ చెట్లను యథాస్థానంలో నాటలని అన్నారు. ఈ విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా పోరాడుతామని ఆయన హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కి అడ్డుకుంటున్నదేవరో ప్రజలు గమనిస్తున్నారని త్వరలో అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. ఇట్టి విషయాన్నీ గ్రామ పంచాయతీ సెక్రటరీ గిరిజ గారితో వివరణ అడుగగా తనకు కూడా ఈ విషయం తెలియదని సమాధానం ఇచ్చారు. దీనిపై ఎంపీడీఓ కు పిర్యాదు చేశామని అన్నారు. చెట్లు ధ్వంసం జరిగిన విషయం తెలుసుకొని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎఫ్ బి ఓ వారు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి ఈ విషయాన్నీ ఉన్నంతధికారులకు తెలియజేస్తానని అన్నారు. ఇందులో గ్రామపంచాయతీ సెక్రటరీ గిరిజ, గ్రామ ఉపసర్పంచ్ నాగయ్య, వార్డు సభ్యులు రాజు, శివలింగం, కల్పన, రాధ, శ్రీనివాస్ రెడ్డి, ఆల్వాల్ రెడ్డి, రామయ్య, మురళి, కుమార్, వేణు, శ్రీకాంత్, నవాజ్ రెడ్డి, రాము, నర్సింహా తదితరులు ఉన్నారు.

# విద్యార్థి ఉజ్వల భవిష్యత్తు నైపుణ్యతకు అక్షరమే ఆయుధం

## విద్యార్థి చలమల సాయి నాగ వెంకట వరప్రసాద్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి









జూలూరుపాడు ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) బేతాళపాడు గ్రామ పంచాయతీ చలమల పెద్ద నరసింహారావు ధనలక్ష్మీ దంపతుల కుమారుడు సాయి నాగ వెంకట్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 గాను 460 మార్కులు సాధించి మండల రెండవ ర్యాంక్ తో తమ సత్తా చాటాడు తల్లి తండ్రుల కు గ్రామ ప్రజలకు ఊహించని రీతిలో ఆనందాన్ని అందించిన విద్యార్థి చలమల సాయి నాగ వెంకట ను జూలూరుపాడు ఎస్ ఐ బాదావత్ రవి ఏప్రిల్ 22 వ తేదీ బుధవారం రాత్రి 8:00 గంటలకు తన వద్దకు పిలిపించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి మాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధ చూపాలి తమ ఉజ్వల భవిష్యత్తు కొరకై అక్షరం అనే ఆయుధాన్ని ఉపయోగించి ముందుకు సాగుతూ తల్లి తండ్రుల కు గ్రామ ప్రజలకు మంచి పేరు తేవాలి. అంటూ 20 సంవత్సరాలు కష్టపడితే మిగతా 60 సంవత్సరాలు అత్యంత వైభవంగా జీవితాన్ని గడిపే అవకాశం ఉంటుందని పిల్లల చదువుల పట్ల తల్లి తండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అవగాహన లేక పిల్లలు ఇష్టారాజ్యంగా తిరిగి తమ జీవితాన్ని నాశనం చేసుకొన్న వారు నేరస్తులుగా పలు కేసుల్లో నిందితులు మారుతున్నారు పిల్లల కు మంచి జీవితాన్ని ఇవ్వడం లో తల్లి తండ్రుల బాధ్యత వహించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి. విద్యార్థులు ముందు చూపు తో తమ ఉజ్వల భవిష్యత్తు కోసం అక్షరం అనే ఆయుధాన్ని ఉపయోగించి తమ తో పాటు తమ ఊరికి మంచి పేరు తేవాలని అని అన్నారు. అప్పుడే తల్లిదండ్రులు పుట్టిన ఊరి ప్రజలు ఆనందిస్తారని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమం ఎస్ ఐ బాదావత్ రవి తో పాటు విద్యార్థి తండ్రి పోలీసు సిబంది పాల్గొన్నారు.

# సరదా కోసం ఈతకు వెళ్లి ప్రమాదానికి గురి కావొద్దు: జిల్లా ఎస్పీ నితిక పంత్

## వివిధ పనుల నిమిత్తం బయటికి వెళ్లే ప్రజలు అధిక వేడి నుండి జాగ్రత్త వహించాలి అని సూచించిన ఎస్పి



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 23.2026కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోరేపటి నుండి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈతకు సరదా వెళ్లి ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. నీటి లోతు తెలియక జారి పడే ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయనితెలిపారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. పిల్లలకు ఈత నేర్పించాలనుకుంటే తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. ప్రమాదాలు జరిగాక స్పందించటానికి బదులుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు సమష్టిగా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచి చదువు మరియు ఇతర సానుకూల కార్యకలాపాలపై దృష్టి పెట్టేలా చేయాలని ఎస్పీ సూచించారు. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే ప్రజలు అధిక వేడి నుండి జాగ్రత్తలు వహించాలని ఎస్పీ సూచించారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో వికారాబాద్ బస్ డిపోను సందర్శించారు. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె పిలుపునిచ్చిన నేపథ్యంలో, వికారాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి, బస్సుల రాకపోకలు డిపో వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవర్లు ఇతర సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా రవాణా వ్యవస్థకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేసినా, ప్రభుత్వ ఆస్తులైన బస్సులకు నష్టం కలిగించినా సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించి ఆందోళనలకు దిగేవారిపై, విధులను అడ్డుకొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు. జిల్లా లోని మూడు డిపోలలో పరిస్థితి శాంతియుతంగా కొనసాగుతోంది, విల్లింగ్ ఉన్న డ్రైవర్లు విధులకు హాజరుకావాలని, పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుంది అని తెలిపినారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రవాణా సౌకర్యాలు కొనసాగేలా చూడటమే తమ ప్రాధాన్యతని ఆమె పేర్కొన్నారు.

# 9సమ్మె విరమించి విధుల్లో చేరండి

## ఆర్టీసీ కార్మికులకు సుగుణక్క విజ్ఞప్తి

**బస్టాండ్ పరిశీలన – తాత్కాలిక ఏర్పాట్లపై అధికారులను అడిగిన సుగుణక్క.**



ఆసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర )23.2026.. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆసిఫాబాద్ బస్సు డిపోను సందర్శించి సమ్మె చేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్మికులు పెట్టిన మొత్తం 32 డిమాండ్లలో ఇప్పటికే 29 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిందని, మిగిలిన డిమాండ్లపై కూడా చర్చలు సానుకూలంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను కార్మికులు అర్థం చేసుకోవాలని ఆమె కోరారు. సమ్మె కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటికే ఎక్కువ డిమాండ్లు పరిష్కరించిన నేపథ్యంలో కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరాలని సుగుణక్క కోరారు. కార్మికుల న్యాయమైన సమస్యలు తప్పకుండా పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. అనంతరం బస్టాండ్‌ను కూడా సందర్శించిన సుగుణక్క, సమ్మె నేపథ్యంలో చేపట్టిన తాత్కాలిక ఏర్పాట్లపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ లు తారీక్, భీమ్ రావ్, ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్ కుమార్, కార్యదర్శి కుర్సెంగా శోభన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రాంచందర్, వేముల హేమ లత , మాజి ఎంపీటీసీ సిడాం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఎల్లూరి రాము, మాజి మండల్ అధ్యక్షులు గౌరన్న, కొట్నాక గణపతి, పెందోర్ ధర్ము, సాయి, మారుతి ,,సురేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఈ నెల 30న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 23జిల్లావైద్యఆరోగ్యశాఖ, జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 30న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 11గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేకకంటిపరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులోఅవసరమైనవారికి, క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకుపంప నున్నట్లుతెలిపారు. రోగులు ముందుగా బి.పి, షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంటతెచ్చుకోవాలనితెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు. వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

## కీలకంనాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 23 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల నిర్వహణలో సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండలంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్నికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల బాధ్యతలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే కీలకమని, విద్యార్థులు పాఠశాలలో నేర్చుకునే విద్యతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కుటుంబం మరియు పాఠశాల మధ్య సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక డిజిటల్ విద్యా వనరుల ఏర్పాటు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి కృషి జరుగుతోందని వివరించారు. జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెంపు, మధ్యలో చదువు మానేసే వారి సంఖ్య తగ్గింపు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై మరింత శ్రద్ధ వహించాలని, వారిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, ఇంటి వద్ద చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా పిల్లల అభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించి వెంటనే పరిష్కారం కనుగొనాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజన పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలనుసద్వినియోగం చేసుకోవాలనితల్లిదండ్రులకుపిలుపునిచ్చారు. ఈ పథకాలు విద్యార్థుల చదువుకు ప్రోత్సాహకరంగా నిలుస్తున్నాయని తెలిపారు. పాఠశాలలో ఇటీవల గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు. సంక్షేమ వారోత్సవాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతిని అధికార ఉత్సవంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన పెండ్యాల విజయభాస్కర్



జూలూరుపాడు ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)ఆర్యవైశ్య కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం, వెంటనే జీవో విడుదల చేయటం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వాసవి మాత జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు కలెక్టర్లు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉత్సవాలు మరింత వైభవంగా జరగనున్నాయి.

# అద్దె బస్సులను నడిపేందుకు యత్నం

## సమ్మెను విచ్చిన్నం చేయవద్దని వేడుకున్న కార్మికుడు

జనగామ, ఏప్రిల్ 23 రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. పోలీసుల పహారా మధ్య బలవంతంగా అద్దె బస్సులను నడిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా ఆర్టీసీ కార్మికులు ఎక్కడి కక్కడ అడ్డుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లాలో నిరసనకు దిగిన ఆర్టీసీ కార్మికులను అడ్డుకోవద్దంటు ఓ ఆర్టీసీ కార్మికుడు పోలీసుల కాళ్లు పట్టుకుని వేడుకున్న సంఘటన ప్రతి ఒక్కరిని కదలించింది. జనగామ ఆర్టీసీ డిపో ఎదుట సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ జనగామ డిపో నుండి వివిధ ప్రాంతాలకు బస్ కు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి పంపిస్తున్నారు. ఈ క్రమంలో న్యాయమైన తమ డిమాండ్ల కోసం రోడ్డెకిన తమను అడ్డుకోవద్దంటూ పోలీసుల కాళ్లు మొక్కి వేడుకున్నాడు. కాగా, డిమాండ్స్ నెరవేర్చే వరకు సమ్మె ఆపేదే లేదని ఆర్టీసీ కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

# శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు స్ఫూర్తిదాయకం

## జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి



ఖమ్మం, ఏప్రిల్ 23( విజన్ ఆంధ్ర)శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా లిజిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూలి శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.

### వరంగల్ పశ్చిమలో రూ.౨.౯౦ కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)ప్రజా పాలన అభివృద్ధి పథంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నేపథ్యంలో నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు 48వ మరియు 30వ డివిజన్‌లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రెండు డివిజన్‌లలో కలిపి సుమారు రూ.2.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణాలు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ప్రాంతీయ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పనుల అమలులో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే నిర్ణీత కాల వ్యవధిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధికారులు పాల్గొన్నారు

### ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, ఏప్రిల్ 23 ( విజన్ ఆంధ్ర )టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఆర్టీసీ నూతన బస్టాండ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఖమ్మం డిపో మేనేజర్ వీ. శివప్రసాద్ తో మాట్లాడారు. లిబందోబస్త్ లో వున్న పోలీస్, అధికారులు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లి ఆర్టీసీ జేఏసీ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో పోలీస్ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) ప్రభుత్వ అస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తిని ఆదేశించారు.

### పూర్తిగా మలేరియాను నిర్మూలించాలనే -డి ఎం అండ్ హెచ్ఓ వసంత రావు

సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో ( ఏప్రిల్ :23)ఒక నూతన వ్యూహం ద్వారా 2030 నాటికి పూర్తిగా మలేరియాను నిర్మూలించాలనే లక్ష్యంతో అందరు పనిచేయాలనీ,డి ఎం అండ్ హెచ్ఓ వసంత రావు అన్నారు. ఈనెల 25 నాడు ప్రపంచ మలేరియా దినోత్సవం కొరకు గురువారం నాడు డి యం హెచ్చ్ ఒ కార్యాలయంలో లో పోగాం ఆఫీసర్ తో సమావేశాన్ని జరిగింది ఈ సమావేశంలో డాక్టర్ ఎం . వసంత రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క థీమ్: "మలేరియాను అంత మొందించేందుకు ప్రేరణ- ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు తప్పనిసరిగా చేయాలి అనే నినాదంతో మలేరియా పై పోరాటంలో చేయాలని పిలుపునిచ్చారు.దోమల నివారణకు సహకరించి దోమల భారీ నుండి కాపాడుకోవడం, దోమల వలన వ్యాపించే వ్యాధులను తప్పించుకోవాలని, ఇంటిలో గాని ఇంటి ఆవరణలో గాని నీళ్ల కుండీలు మీద దోమల గుడ్లు పెట్టకుండా చూడాలని, కనీసం వారానికి ఒకసారి నీరు నిల్వ చేసి పాత్రలను ఖాళీ చేయాలని, ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని, ఇంటి ఆవరణలో నీళ్లు నిలువ లేకుండా చూడాలని, ఇంటిపై ఉన్న ట్యాంకులను శుభ్రంగా కోవాలని, మురికి కాలువ లో చెత్తాచెదారం తొలగించి మురికి నీరు పారే విధంగా చూడాలని, పనికిరాని సీసాలు డబ్బాలు, టైర్లు వాటర్ కూలర్స్ లలో నీళ్లు నిలువ లేకుండా చూడాలని, వీటిలో నీరు నిలిచిన వారం రోజుల్లో దోమలు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఇంటికి దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు సంగారెడ్డి జిల్లాలో 2022లో రెండు కేసులు, 2023 లో 7 కేసులు, 2024 లో 0 కేసులు 2025-0. ఇప్పటివరకు కేసులు నమోదు కాలేదు అని తెలిపారు..ఈనెల 25 నాడు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ నుంచి డి ఎం హెచ్చ్ ఒ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.. ఇందులో వైద్య ఆరోగ్యశాఖ చెందిన పారామెడికల్ స్టాఫ్ డాక్టర్స్, వైద్య సిబ్బంది స్టాఫ్ నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు పాల్గొనాలని కోరారు,

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమించాలి

ఖమ్మం, ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర)చికాగో అమరవీరులు చిందించిన రక్తం ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను మరియు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని పని స్థల్లాలో మెరుగైన పరిస్థితులు కావాలని పెట్టుబడి దారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గం కార్మిక వర్గ పోరాటాల దినంగా పాటించాలని టియు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ పిలుపు ఇవ్వడం జరిగింది ఈరోజు టి యు సి ఐ అనుబంధ కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిందికే శ్రీనివాస్ మాట్లాడుతూమే డే కార్మిక నాయకులు త్యాగాలతో రక్తం తో తడిసిన జెండా ఏ ఎర్రజెండని సుత్తి కోడవలి జెండాని ఆ కార్మిక జెండా పోరాటపలతమే ప్రపంచ వ్యాప్తంగకార్మికుల పోరాటాన్ని అమరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడు కార్మిక వర్గంపై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి పని గంటల పెంపుకు శ్రమదోపిడికి వ్యతిరేకంగా నేడు కార్మిక వర్గం ఉద్యమించాలని వారు పిలుపునివ్వడం జరిగిందినరేంద్ర



మోడీ తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్ను కు వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటాల నిర్వహించాలని ఖమ్మం నగరంలో విస్తృతంగా మేడే కార్యక్రమంలో నిర్వహించాలని అందులో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని టియుసిఐ ఖమ్మం నగర కార్యదర్శికి శ్రీనివాస కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది ఈ జనరల్ బాడీ కార్యక్రమంలో నాయకులు బొమ్మకంటి రమేష్ జె రాంబాబు దాసు పాక లింగయ్య రామరాజు ప్రసాదు వెంకన్న శోభను నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# విశ్వ విద్యాలయాల తాత్కాలిక అధ్యాపకుల సమస్యలను తీర్చాలి

## సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయంలో కార్యవర్గం ఏర్పాటు టిజిఆప్ట విశ్వ విద్యాలయం అధ్యక్షులుగా డా. సిహెచ్ చంద్రయ్య

విజన్ ఆంధ్ర(23)హైదరాబాద్‌రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వ విద్యాలయాలలో, తాత్కాలిక అధ్యాపకుల సంఘము టిజిఆప్ట అధ్వర్యంలో, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయంలో కార్యవర్గం ఏర్పాటు జరిగింది, ఈసందర్భంగా తాత్కాలిక అధ్యాపకులు మాట్లాడుతూ. వివిధ రకాలుగా పనిచేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వ విద్యాలయాలలో తాత్కాలిక అధ్యాపకుల ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని, అధ్యాపకులకు ఇచ్చిన మాట ప్రకారం సమస్యలు తీర్చాలని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఈ విషయాన్ని పెట్టిన సంగతిని ప్రభుత్వం గుర్తించి, అధ్యా పకునికి మాసానికి యాభై వేల జీత బత్యాలు ఇవ్వాలని, ఇంత వరకు టీజీఆప్ట చేసిన ప్రయత్నాలు ప్రభుత్వానికి వివరిస్తు, అధ్యాపకుల



సమిష్టి కృషి వల్లనే లక్ష్యం చేరుకొంటామని దిశానిర్దేశం చేశారు, అనంతరం సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయా టీజిఆప్ట ఎస్ పిఆర్ టియూ అధ్యక్షులుగా డా.సి హెచ్ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా డా.ఎం రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా డా.ఎన్ శ్రీనివాసన్, డా.షేక్ హసీన, డా.రవీందర్ నాయక్, డా.రాయల హరిచంద్ర, డా. మంచాల మహేశ్వర్ లతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రజా ప్రభుత్వంలో పరిపాలనా పరమైన అధికారులతో, ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించు కునేలా పనిచేయాలని టీజీఆప్ట రాష్ట్ర కార్యవర్గం సూచించింది

# పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

**-ఈ నెల 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి**
**-ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం..**
**క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం**
**-కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి**

ఖమ్మం , ఏప్రిల్ 23 ( విజన్ ఆంధ్ర )"ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు.ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు.. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషంరాయిగూడెం, సుబ్లేడుల్లో తొలి అడుగు.ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు.లిమధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు.లి"తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# చార్‌ధామ్ యాత్ర యాత్రికుల కోసం ఆరోగ్య సలహాలు మార్గదర్శకాలు

## జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

ఖమ్మం ఏప్రిల్ 23 విజన్ ఆంధ్రా ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్ర (యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్) సముద్ర మట్టానికి 2700 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న హిమాలయ పర్వత ప్రాంతాలలో జరుగుతుంది. విపరీతమైన చలి, తక్కువ ఆక్సిజన్, గాలి పీడనం తక్కువగా ఉండటం వల్ల యాత్రికులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. యాత్రికుల సౌకర్యార్థం ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆరోగ్య శాఖ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు ఇక్కడ ఉన్నాయి:సురక్షితమైన ప్రయాణం కోసం లిప్రణాళిక , సన్నద్ధత, వస్తువుల సేకరణ, అనే మూడు సూత్రాలను పాటించాలి వాతావరణానికి అలవాటు పడటానికి కనీసం 7 రోజుల పాటు యాత్రను ప్లాన్ చేసుకోండి. ప్రయాణంలో ప్రతి 2 గంటలకు ఒకసారి 5-10 నిమిషాల విరామం తీసుకోండి యాత్రకు కనీసం ఒక నెల ముందు నుండి ప్రతిరోజూ 20-30 నిమిషాల నడక, 5-10 నిమిషాల శ్వాస వ్యాయామాలు అలవాటు చేసుకోండి 55 ఏళ్లు పైబడిన వారు లేదా గుండె జబ్బులు, ఆస్తమా, రక్తపోటు (బీపీ), మధుమేహం (Sugar)



ఉన్నవారు యాత్రకు ముందు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. మీ డాక్టర్ అనుమతి ఇస్తేనే యాత్ర ప్రారంభించండి.వస్తువుల సేకరణ: వెచ్చని ఉన్ని దుస్తులు, రెయిన్ కోట్లు, పల్స్ ఆక్సిమీటర్ మరియు థర్మామీటర్ వెంట ఉంచుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తమ మందులు, డాక్టర్ ఫోన్ నంబర్‌ను దగ్గర ఉంచుకోవాలి.యాత్ర సమయంలో పాటించవలసిన నియమాలులిఆరోగ్య కేంద్రాలు:లి యాత్ర మార్గంలో మెడికల్ రిలీఫ్ పోస్ట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 104 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయండి.అలవాట్లు: యాత్రలో ధూమపానం, మద్యం, కెఫిన్ కలిగిన పానీయాలు, నిద్ర మాత్రలు తీసుకోవద్దు.ఆహారం, నీరు: రోజుకు కనీసం 2 లీటర్ల నీరు త్రాగాలి, పోషకమైన ఆహారంతీసుకోవాలి.జాగ్రత్త వహించాల్సిన లక్షణాలు: ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర దగ్గు, మైకము, వాంతులు లేదా శరీరంలో ఒక వైపు తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందండి.ప్రత్యేక సూచనలు మరియు హెచ్చరికలు: హై ఆల్టిట్యూడ్ అనారోగ్యం: ఎత్తు పెరిగే కొద్దీ ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి (సుమారు 17.9% నుండి 18.6% వరకు). దీనివల్ల తలనొప్పి, వికారం వంటి లక్షణాలు (ఎ.ఎమ్.ఎస్.) తలెత్తవచ్చు.ముప్పు ఉన్నవారు: గర్భిణీ స్త్రీలు, అధిక శరీర బరువు (బి.ఎం.ఐ.౧30) ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలిడ్రైవర్లకు సూచనలు: పర్వత ప్రాంతాలలో వాహనం నడిపేటప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవాలి. మద్యం సేవించకూడదు, లోయల వద్ద న్యూట్రల్ గేర్ వాడకూడదు.సకాలంలో తీసుకునే తక్షణ జాగ్రత్తలు మీ ప్రాణాన్ని కాపాడుతాయి. సురక్షితమైన, ఆరోగ్యకరమైన చార్‌ధామ్ యాత్రను పూర్తి చేయాలని కోరుకుంటున్నాము.

# "త్రివేణి" విద్యార్థుల విజయ దుందుభి

ఖమ్మం ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)ఖమ్మం పట్టణంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ ఎఫ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో పలు ర్యాంకులను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.ర్యాంకు సాధించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వెంకట సాయి, 9వ తరగతి చెందిన అఖిల్, ఎనిమిదవ తరగతికి చెందిన లావణ్య శ్రీ, ఏడవ తరగతికి చెందిన కృష్ణ తేజ, ఐదో తరగతి చెందిన నందన్ మూడో తరగతి చెందిన కనిష్క, షోహిత లను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇలాంటి టాలెంట్ టెస్టులలో ఎప్పుడు ముందుంటారని , మా విద్యార్థులు ర్యాంకర్లే కాదు సుగుణాల బ్యాంకర్లు అని కొనియాడారు. ర్యాంకులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ఈనెల 29వ తారీకున, మాదాపూర్ హైదరాబాద్ లో శిల్ప కళావేదిక నందు సన్మానించనున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభ పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ఈ ర్యాంకుల సాధనకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, మరియూ యాజమాన్యాన్ని కొనియాడారు.ఇట్టి సమావేశంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,అధ్యాపక బృందం మరియూ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

## పి శోభ డిమాండ్



ఖమ్మం, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్రతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయటం వలన గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ కార్మికులు నిర్వాదిక సమ్మె చేస్తున్నారు .దానిని ప్రభుత్వం పరిగణములకు తీసుకొని వారి న్యాయమైన కోరికలను సత్వరమే నెరవేర్చాలని ఖమ్మం ఖమ్మం నగర కార్యదర్శి పి శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .సత్వరమే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించలని కార్మికులకు సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని వారు అన్నారు. అలాగే ఆర్టీసీ కార్మికుల వివిధ డిపోలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా చూస్తూ ఇంతవరకు వారి సమస్యల పట్ల ఎలాంటి చర్చలు జరపకపోవడం కొన్ని సమస్యలే పరిష్కారం చేస్తామని మొండి వైఖరి వహించటం సరైనది కాదు అని అన్నారూ. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ప్రతినిధులతోచర్చించి వారి సమస్యలను సత్వర పరిష్కరించాలని లేనియడలో ప్రజల్ని ప్రజాస్వామిక వాదులను కలుపుకొని ప్రజాపోరాటం నిర్వహిస్తారని వారి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# ఖమ్మం లో రైతు మహాధర్నా ను విజయవంతం చేద్దాం

## వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు



జూలూరుపాడు ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ ఆధ్వర్యం లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమీపంలో ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద మొక్కజొన్న మరియు ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసి ధాన్యానికి, మక్కలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ , బీ ఆర్ ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బీ ఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మరియు సీనియర్ నాయకులు పాల్గొంటారు.కావున వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, పీ ఏ సీ ఎస్ మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయగలరు అని గిరిబాబు కోరారు.

### ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ కు వినతి

#### రెండవ రోజు కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె




మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23,( విజన్ ఆంధ్ర) ఆర్టీసీ కార్మికుల ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం మంచిర్యాల ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలకు పోకుండా కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్ ఎన్నికలను నిర్వహించాలని, పిఆర్సి లను ప్రకటించాలని కోరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కార్మికులను మోసగించారని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, అంతేకాకుండా కార్మికుల డిమాండ్లను నెరవేరుస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు రెండున్నర సంవత్సరాలు గడిచిన కార్మికుల సమస్యలను కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. 40 రోజుల ముందే ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం లో చలనం లేకుండా ఉండడంతో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా కార్మికులను మభ్యపెట్టకుండా వెంటనే కార్మికుల డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఐబి చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

### మే ఒకటి నుండి పదవ తేదీ వరకు కార్మిక ఉపాధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23సిద్దిపేట జిల్లా కేంద్రంలో మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల నుండి ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించి స్పెషల్ కేటగిరి కింద ఈమె 18 నుండి 27 వరకు అప్లికేషన్లు స్వీకరించబడతాయి. వాటి నామినేషన్ల కొరకు ఈ నంబరును9492555306 మరియు గజ్వేల్9492555310 పూర్తి చేసిన అప్లికేషన్లను కోటిలింగాల మెదక్ రోడ్డు సిద్దిపేటలో ఈ 27 తేదీలోపు అందజేయాలని. 50 పూర్తి చేసిన అప్లికేషన్లను సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ద్వారా ఎన్నిక చేయబడతాయి ఇట్టి వాటిని తిరిగి మేడే జరుపు కార్మికుల దినోత్సవం రోజు ప్రదానం చేయబడతాయి సహాయక కార్మిక కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు

## ఇంటర్లో ప్రతిభ చూపిన విద్యార్థిని శ్రీనిధి యాదవ్ కు సన్మానం



ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ :18(విజన్ ఆంధ్ర) ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఎల్లారెడ్డిపేట కు చెందిన ఒగ్గు బాలరాజు రజిత దంపతుల కూతురు శ్రీనిధి యాదవ్ 984 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు పొందడం పట్లతిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి బాల్ రెడ్డి,జర్నలిస్టు పెంటము శ్రీనివాస్ లు అభినందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నీట్ విభాగంలో ఎంబీబీఎస్ సాధించాలని వారు ఆకాంక్షించారు

## ఫ్ట్ ఇచ్చి మహిళపై అఘాయిత్యం చేసి, దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్




జయశంకర్ఉ భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 23ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం కుషీనగర్ జిల్లాకు చెందిన అమర్జిత్ సింగ్ (33), వరికోత యంత్ర డ్రైవర్గా పనిచేస్తూ వివిధ రాష్ట్రాలలో సంచరిస్తూ ఉండేవాడు. ఈ నెల 18న జమ్మికుంట రైల్వే స్టేషన్కు వచ్చి మద్యం సేవించిన అనంతరం, వైన్ షాప్ ముందు నిలిపి ఉంచిన ఒక మోటార్ సైకిల్ను దొంగిలించి, భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామం వైపు బయలుదేరాడు.అదే రోజు రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో రాఘవరెడ్డిపేట సెంటర్ వద్ద టేకుమట్ల గ్రామానికి వెళ్లేందుకు లిఫ్ట్ కోసం ఎదురుచూస్తున్న ఒక మహిళను తన బండిపై ఎక్కించుకొని ఆరేపల్లి వైపు తీసుకెళ్లాడు. అక్కడ నిర్మానుష్య ప్రదేశంలో వాహనం ఆపి, ఆమెను చెట్ల పొదల్లోకి ఈడ్చుకెళ్లి భౌతిక దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అనంతరం ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి ప్రయత్నించగా, బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్ను దొంగిలించి పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు గారి పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టగా, 22.04.2026 సాయంత్రం చిట్యాల పరిధిలోని కైలాపూర్ సబ్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీల సమయంలో పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుండి దొంగిలించిన మోటార్ సైకిల్తో పాటు బాధితురాలి వస్తువులను స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండ్కు తరలించారు అని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మల్లేశ్ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టేకుమట్ల ఎస్ఐ అమూల్య మరియు సిబ్బంది మహేందర్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ అభినందించారు.మహిళా భద్రత పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. ఎవరైనా మహిళలపై అనుచితంగా ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయి. మహిళలు అపరిచిత వ్యక్తులను నమ్మకుండా, సాధ్యమైనంతవరకు ప్రజా రవాణా సదుపాయాలను వినియోగించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

## భద్రకాళి చెరువు పూడిక మట్టి తరలింపు సాఫీగా సాగాలి

### ప్రభుత్వ స్థలాలకు మట్టి తరలింపులో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేసి, మట్టి తరలింపు ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తూ మే 15 నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో భద్రకాళి చెరువు పూడిక మట్టి తరలింపు పై సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్తో కలిసి కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు నుండి మట్టి డంపింగ్ ప్రాంతాల వరకు వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు పరిస్థితులు తదితర అంశాలపై సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, కుడా అధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడిక మట్టిని రెడ్డిపురం, పలివేల్పుల, మామునూరు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో డంపింగ్ చేయాలని సూచించారు. మట్టి తరలింపులో ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఇటుక బట్టీల యజమానుల నుండి మట్టి కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తామని, గతంలో అనుసరించిన విధానానికి అనుగుణంగా అవసరమైన మట్టికి డీడీలు చెల్లించి తీసుకెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. భద్రకాళి చెరువు ఇన్ఫ్లో, ఔట్ఫ్లో రెగ్యులేటరీ పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, పూడిక మట్టి తరలింపు ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఎన్. రవి, వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటి పారుదల సీఈ సుధీర్, ఎస్ఈ రాంప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డీఈఈ మధుసూదన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల వారోత్సవాల సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భధారణ ప్రారంభం నుండి పిల్లలకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లి ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కాలంలో గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు చిన్న వయస్సులోనే గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించగా, గర్భిణీలకు సీమంతం నిర్వహించి అవసరమైన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జీసీడీఓ సునీత, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మహేందర్ కుమార్, డీపీఎం డాక్టర్ భాను ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రుబీనా, డెమో అశోక్ రెడ్డి, మెప్మా డీఎంసీ రజిత రాణి, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, గర్భిణీలు, చిన్నారులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టు పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

### మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23,(విజన్ ఆంధ్ర) కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని మంచిర్యాల బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ ని, బిఆర్ఎస్ పార్టీని బధనం చేయడానికి నానా తిప్పలు పడుతున్నారని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రికి కాలేశ్వరం ప్రాజెక్టు పై అవగాహన లేకుండా నీతిమాలిన విషయాలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు ఖర్చు 94 వేల కోట్ల రూపాయలేనని కానీ ముఖ్యమంత్రి మంత్రివర్గం మాత్రం లక్ష కోట్లు దాటాయని పేర్కొనడం దుర్మార్గమన్నారు. గతంలో మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కుంగడంతో దాన్ని వెంటనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినటువంటి సంస్థ ఉచితంగానే రిపేర్ చేస్తామని చెప్పినప్పటికీ అది చేయకుండా ప్రభుత్వం బిఆర్ఎస్ పై బురదజల్లే విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు తీర్పులో నీతి న్యాయం నిజాయితీ గెలిచిందన్నారు. ప్రభుత్వం వేసిన గోష్ కమిషన్ సైతం టిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు సంవత్సరాల్లోపే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది అన్నారు. ముఖ్యమంత్రి గ్రాఫ్ తగ్గిందని అందుకు నిదర్శనం మొన్న జగిత్యాలలో కేసీఆర్ సభలో 36 లక్షల మంది టీవీల్లో వీక్షిస్తే మేడిగడ్డ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మాత్రం కేవలం నాలుగు లక్షల మంది వీక్షించడంపై ఎంత వ్యతిరేకత ఉందో తెలుసుకోవాలన్నారు. మంచిర్యాల గోదావరిలో ఏడు గుంటల వరకే ఇసుకను తీస్తామంటూ అనుమతి తీసుకొని సుమారు రెండు ఎకరాలకు పైగా ఇసుకను తోడేసారని ఆరోపించారు. ముఖ్యమంత్రి మేడిగడ్డ వద్ద ఏర్పాటు చేసిన సభకు ప్రభుత్వంలోని వ్యవసాయ అధికారులను అడ్డం పెట్టుకొని రైతులను ప్రజలను తరలించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అవినీతికి ఆద్యం పోస్తున్నారని దోచుకో దాచుకో అనే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి మేడిగడ్డ వద్ద పొంగిన పిల్లలను రిపేర్ చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, కార్పొరేటర్లు అబ్దుల్ సత్తార్, శ్రీనివాస్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఒప్పుకున్న కుసుర్ పాషా

### పట్టుబట్టి ఒప్పించిన ఎమ్మెల్యే నాయిని

### పలించిన అబూబక్కర్ కృషి

### కొన్ని ఏండ్ల సమస్యకు పరిష్కారం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్రప్రజా పాలన అభివృద్ధి పథంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నేపథ్యంలో నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమలో గురువారం రోజున 48వ మరియు 30వ డివిజన్లలో 2.90 కోట్ల పలు అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దర్గా లోని కుసుర్ పాషా నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూకాజీపేట ప్రాంతము గత పాలకుల పాలనలో నిర్లక్ష్యానికి గురి అయ్యింది అని ముఖ్యంగా గ్రామీణ వాతావరణం ఉన్నటువంటి సోమిడి,దర్గా,శాయంపేట,వడ్డేపల్లి,ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వచ్చిన రెండేళ్లలోనే 48 డివిజన్ దర్గా కాజీపేట లో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న దర్గా రైల్వే గేట్ నుండి సర్వర్ బియబని నగర్ ,బాలసంత వాడకు,బోడగుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్,బోడగుట్టకు వెళ్ళే దారి సమస్యను,అదేవిధంగాగాంధీ నగర్ శ్మశాన వాటిక అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు అడ్డుగా ఉన్న సమస్యల పరిష్కారానికి కుశరూ పాష సహకారం తో సమస్యలను క్లియర్ చేశామని అతిత్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా కుసుర్ పాషా అజ్ బోర్డు చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ విషయం లో మాజీ కార్పొరేటర్ అబూ బక్కర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు.బంధం చెరువు వద్ద శ్మశాన వాటిక అభివృద్ధికి టెండర్లు పిలిచామని,గిరిజన శ్మశాన వాటిక అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పాలనలో 48 డివిజన్ లో ఇప్పటివరకు అన్ని కలిపి 15 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.7.5 కోట్లతో హైదరాబాద్ నేషనల్ హైవే అనుకోని నిట్ పక్కనుండి దర్గాకి 4 లైన్స్ రోడ్డు పనుల్లో భాగంగా కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, దర్గా ఆర్ ఓ బి పనులు కూడా త్వరలో పూర్తి అవుతాయని తెలిపారు.అలాగే ఫాతిమానగర్ ఆర్ ఓ బి బ్రిడ్జి పుట్టింగ్ పనులు జరుగుతున్నాయని, బిలాయ్ నుండి ఇంకా 13లారీల మెటీరియల్ రావాలని వాటికి సంబంధించిన పేమెంట్ కూడా అయిపోయిందని తెలిపారు. తను గెలిచిన 6 నెలల్లోనే 16.50 కోట్లు ఈ బ్రిడ్జి కి నిధులు సమకూర్చానని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో అడ్డగోలుగా అవినీతి కి పాల్పడిన బి ఆర్ ఎస్ నాయకులు కనీస అవగాహన లేకుండా కోర్టు తీర్పు ను అర్థం చేసుకోకుండా పటాలు కాల్చుతూ సంబరాలు చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు.వీరు గత 10 ఏండ్ల పాలనలో అటు రాష్ట్రాన్ని,ఇటు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా మొత్తం భ్రష్టు పట్టించారన్నారు. హిందుత్వం తో మతతత్వం తో బి జె పి కాలం వెల్లదిస్తోందనీ వీరు కూడా రాష్ట్రానికి చేసింది ఏమీలేదన్నారు.త్వరలోనే తాను చేసిన అభివృద్ధి పనులమీద శ్వేతపత్రం విడుదలచేస్తానని తెలిపారు.అతి త్వరలోనే ఎన్నో ఏండ్ల కాజీపేట బస్టాండ్ కల ను కూడా సాకారం చేస్తాను అని అన్నారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పనుల అమలులో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే నిర్ణీత కాల వ్యవధిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోకుసుర్ పాషా,మాజీ కార్పొరేటర్ అబూ బక్కర్, మట్టెడ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం కీలకం: వైస్ చైర్మన్ షఫీ ఉల్లా..



సూర్యాపేట ఏప్రిల్ 23:(విజన్ ఆంధ్ర)పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రాల్లోని 41వ వార్డు అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాభివృద్ధికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే సరైన ఆహారపు అలవాట్లు పెంపొందితేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా బలంగా ఎదుగుతారని అన్నారు.పిల్లలకు పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు, పప్పులు వంటి పోషకాహారం ప్రతిరోజూ అందించాలని సూచించారు. జంక్ ఫుడ్కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ సుకన్య, ఆయమ్మ మల్లమ్మ, వార్డు ఆఫీసర్ శ్వేత, ఏఎన్ఎంలు, ఆశ లు, ఆర్పీలు, తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## దివి నుంచి భువికి గంగా జలాన్ని తీసుకొచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)లోక కల్యాణం కోసం దివి నుంచి భువికి పవిత్ర గంగాజలాన్ని తీసుకువచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ అధికారికంగా నిర్వహిస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సగరుల ఆశాజ్యోతి అయిన భగీరథ మహర్షి గంగను భూమికి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ సందర్భంగా భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నలుబోల సతీష్, సగర సంక్షేమ అధ్యక్షుడు సీతా కమలాకర్ రావు, నెక్కొండ కిషన్, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, రాష్ట్ర సగర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, తాడిశెట్టి విద్యాసాగర్, అయోధ్య మంగనూరి రఘు, కోడిపాక గణేష్ కుమార్, కానిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి



సూర్యాపేట ఏప్రిల్ 23:(విజన్ ఆంధ్ర) వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని 11 వార్డు కౌన్సిలర్ ఎల్గూరి ఇందిర వీరయ్య గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం తాళ్లగడ్డ లో రామలింగేశ్వర ట్రేడర్స్, శానిటరీ,ఎలక్ట్రికల్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిత్తలూరి కృష్ణ, మాజీ సర్పంచ్ సైదులు, ఎల్గూరి సైదులు, దేవేందర్, సుధీర్, పిచ్చయ్య, సత్తయ్య, మనీ, నిర్వాహకులు చిత్తలూరి సతీష్,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం

### ఇన్చార్జి ఈవోగా పురందర కుమార్



అలంపూర్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)గద్వాల పట్టణ కేంద్రంలోని జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశు రామస్వామి దేవాలయం మొదటి శ్రేణి కార్యనిర్వహణాధికారి పురంధర్ కుమార్ కు ఎర్రవల్లి మండలం లోని బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఇన్చార్జి ఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గురువారం దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడంతో బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఇన్చార్జి ఈవోగా అదనపు బాధ్యతలు తీసుకోనున్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీపీఎం మద్దతు రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 23తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు సీపీఐ (ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ మద్దతు ప్రకటిస్తున్నది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమే. ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ (ఎం) డిమాండ్ చేస్తున్నది.కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రావలసిన సుమారు రు. 400 కోట్లతో పాటు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించి, సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలి. అద్దె బస్సుల ముసుగులో సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఎలక్ట్రిసిటీ బస్సులు ప్రైవేటు వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి నడుపుతున్నది. ప్రభుత్వమే నేరుగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి, వాటిని సంపూర్ణంగా ఆర్టీసీ సంస్థకే అప్పగించాలి. ఏళ్ల తరబడి కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి. ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ నియామకాలను వెంటనే చేపట్టి కార్మికులపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించాలి. గుర్తింపు సంఘం



ఎన్నికలను జరపకపోవడం అంటే వారి హక్కులను కాలరాస్తూ, కార్మికుల గొంతు నొక్కడమే. ఇది కార్మిక వర్గం సాధించుకున్న చారిత్రక హక్కులపై దాడి. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి.

సమ్మె కారణంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 39 వేల మంది కార్మికులు రోడ్డున పడేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల మరియు ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.బందు సాయిలు జిల్లా కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ.

# ఆర్టీసీ కార్మికులు మానవత దృక్పథంతో ఆలోచించాలి

## డీసీసీ డా నరేష్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, సమ్మె కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మానవతా దృక్పథంతో కార్మికుల సహకరించాలని డిసిసి డా నరేష్ జాదవ్ అన్నారు, ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని బస్టాండ్ కి వెళ్లి ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపారు, చర్చలో భాగంగా కార్మికులతో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు, ఈ వేసవి కాలంలో ప్రజలను ప్రయాణికులను ఇబ్బంది పడకుండ ఆర్టీసీ కార్మికులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు , ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దీపక్ రావు ,మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మల్యాల కరుణాకర్ , కిషోర్ పాషా , దౌలత్ రావు ,రాదేశ్యం , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కె.టి దొడ్డి మండలం కేంద్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి, ఇందిరమ్మ 3 ఇళ్లను ప్రారంభోత్సవం, నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు.ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూముందుగా నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షూూల రాజశేఖర్, సర్పంచ్ నారాయణ, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే విజయుడు



ఆలంపూర్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గ పరిధిలోని రాజోలి మండలం మాన్ దొడ్డి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలు, ఈదురు గాలులు రైతన్నకు తీరని వేదనను మిగిల్చాయి. గ్రామంలో సుమారు 1140 ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలపాలై, నీటిలో తడిసి ముద్దవ్వడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు గురువారం మాన్ దొడ్డి గ్రామంలో దెబ్బతిన్న వరి పంటలను, వర్షపు నీటిలో తడిసిపోయిన మొక్కజొన్న ధాన్యాన్ని ఆయన స్వయంగా రైతులతో కలిసి పరిశీలించారు. పంటను కోల్పోయి రైతులతో మాట్లాడి, వారికి మనోధైర్యాన్ని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూచేతికొచ్చిన పంట కళ్ళముందే వర్షార్పణం కావడం అత్యంత బాధాకరం. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరపున ఆదుకుంటాం. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టుదల, సంకల్పానికి నిలువెత్తు నిదర్శనం అపర భగీరథ మహర్షి

## ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి కలెక్టరేట్ లో ఘనంగా అపర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు




కడప, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): భగీరథ మహర్షి పట్టుదల, సంకల్పానికి నిలువెత్తు నిదర్శనమని, లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని ఆయన జీవిత సారాంశం తెలుపుతుందని ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి మాట్లాడుతూ.ఆశయ సాధన, అకుంఠిత దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం.అపర భగీరథ మహర్షి కొనియాడారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు. భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి పెట్టింది పేరని, దీక్షా, సహనానికి ప్రతిరూపమని, ఎంతటి కష్టాన్నినైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే గుణం గల వారిని ఆయన అన్నారు. ఏదైనా పనిని సంకల్పించినప్పుడు అపర భగీరథునితో పోలుస్తారన్నారు. వజ్ర సంకల్పంతో లక్ష్యాలను సాధించాలని.భవిష్యత్ తరాలకు భగీరథ మహర్షి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం కూడా ఆయన బాటలో నడవాలని కోరారు.జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ అపర భగీరథ మహర్షి యొక్క అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు గడిచినా మహనీయులను, గొప్పవారిని మర్చిపోకుండా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోష దగ్గ విషయమన్నారు. ఎంత కష్టమైన పనినైనా విజయం సాధించడంలో అపర భగీరథ మహర్షికే చెల్లిందని ప్రశంసించారు.పలువురు బీసీ, సగర, సంఘం సభ్యులు మాట్లాడుతూ భగీరథ మహర్షి సేవానిరతి గొప్పదని, దేశం గర్వించదగ్గ మహనీయులలో ఆయన ఒకరని కొనియాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు నీరందించాలనే గొప్ప ఆశయంతో.నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరథుడయ్యారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో మరుగున పడిన మహానీయుల ఆశయాలను, భావాలను ఈనాటి యువతరానికి తెలియజేయాలని ఇటువంటి కార్యమాలను చేపట్టడం హర్షణీయమన్నారు. దృఢ సంకల్పం ఉంటే ఎంత కష్టతరమైన పనైనా సాధించవచ్చునని భగీరథ మహర్షిని చరితం ద్వారా మనం నేర్చుకోవాలన్నారు. అంతేకాకుండా.పట్టుదల, కష్టానికి మారు పేరుగా గుర్తింపబడిన సగర వంశం, ఉప్పర జాతి ఆవిర్భావం, భగీరథ జీవిత సారాంశాన్ని వారు క్షుణ్ణంగా వివరించారు. ముందుగా భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ క్రిష్ణ, యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్, సగర సంఘం సలహాదారువెంకటయ్య,జిల్లా సగర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,జిల్లా ఉప్పర జిల్లా అధ్యక్షులు సానే శ్రీనివాసులు, సగర కమ్యూనిటీ సభ్యులు అనురాధ,వివిధ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, పలువురు బీసీ, సగర,ఉప్పర కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

# జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## జలాధార, రెవెన్యూ, స్వచ్ఛభారత్ మిషన్ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి వీసీ:పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,జేసీ డా. నిధి మీనా



కడప, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జలాధార అమలు, 22ఏ, రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ, స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్,తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జలదార కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా డ్వామా, జల వనరుల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమ నిర్వహణలో మండల, గ్రామ స్థాయి అధికారులు నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచిస్తూ, బాధ్యతాయుతమైన పనితీరును కనబరచాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో.వెంకటపతి, సీపీవో హాజరతయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పోలీసుల 'క్లూస్' ఆపరేషన్ సక్సెస్

## ఫ్లై ఓవర్ కింద హత్య కేసు గుట్టురట్టు.. వేలిముద్రలే నిందితుల పాలిట మృత్యుపాశం



గద్వాల ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)గద్వాల పట్టణంలో ఈ నెల 12వ తేదీన స్వాగత్ బార్ & రెస్టారెంట్ సమీపంలోని ఫ్లై ఓవర్ కింద లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కేసును జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ముఖం గుర్తుపట్టలేనంతగా బండరాయితో మోది కిరాతకంగా చంపిన ఈ కేసులో ఎలాంటి ఆనవాళు లేకపోయినా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను కటకటాల్లోకి నెట్టారు. గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు డీఎస్పీ మొగిలయ్య పర్యవేక్షణలో సీఐ టంగుటూరి శ్రీను బృందం ఈ కేసులో విజయం సాధించింది.ఏప్రిల్ 12న ఉదయం మున్సిపల్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఫ్లై ఓవర్ కింద రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహం భీతిగొల్పేలా ఉంది. ముఖంపై బండరాయితో కొట్టడం వల్ల దంతాలు బయటకు వచ్చి, గుర్తుపట్టలేనంతగా చితికిపోయింది. అయితే, మృతుడి కుడి చేతిపై ఉన్న 'అనిత' అనే పచ్చబొట్టు ఆధారంగా ప్రాథమిక దర్యాప్తు మొదలుపెట్టారువేలిముద్రలే మృతుడిని పట్టించాయిగుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. క్లూస్ టీం సహాయంతో మృతుడి వేలిముద్రలను సేకరించి సర్వర్లో తనిఖీ చేయగా, అవి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామానికి చెందిన గొల్ల వీరేంద్ర (34) అని తేలింది. కుటుంబ సభ్యులు వచ్చి పచ్చబొట్టు ఆధారంగా మృతదేహాన్ని గుర్తించడంతో కేసు దర్యాప్తులో మొదటి అడుగు విజయవంతంగా పడింది.నిందితుల గురించి ఎలాంటి ఆధారాలు లేకపోయినా, పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పట్టణంలోని వందలాది సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టారు. మృతుడు వీరేంద్ర, నిందితులు కలిసి తిరుగుతున్న దృశ్యాలు కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. నిందితులు మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన కుప్పగిరి శ్రీనివాసులు (ఏ1), కడప జిల్లా ఎర్రగుంట్ల మండలానికి చెందిన సిద్దయ్య (ఏ2) అని గుర్తించారు.వివరాలలోకి వెళితే నిందితులు ఇద్దరూ ప్లాస్టిక్ సీసాలు, చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవిస్తుంటారు. గత మూడు నెలల నుండి వీరికి వీరేంద్రతో పరిచయం ఉంది. అయితే, మహబూబ్ నగర్ నుండి వచ్చి వీరు గద్వాలలో ప్లాస్టిక్ ఏరుకోవడం వల్ల తన ఆదాయం తగ్గుతుందని వీరేంద్ర వారితో తరచూ గొడవపడేవాడు. ఏప్రిల్ 11 రాత్రి వైన్ షాప్ వద్ద వీరేంద్ర గొడవపడి బూతులు తిట్టడంతో, కక్ష పెంచుకున్న నిందితులు ప్లాన్ వేశారు.హత్య తర్వాత తప్పించుకు తిరుగుతున్న నిందితులను ఈ రోజు (గురువారం) ఉదయం 7 గంటల సమయంలో గద్వాల రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రక్తం మరకలైన బండరాయిని, నిందితుడు దాచిన దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ టంగుటూరి శ్రీను, ఎస్సైలు జహంగీర్, కళ్యాణ్ కుమార్, నిమ్మల కుమార్,సి హెచ్ శ్రీకాంత్,కానిస్టేబుల్ చందు,కిరణ్ ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలి

## అదనపు కలెక్టర్ నర్సింగరావు



అలంపూర్ ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో గురువారం పేరెంట్ టీచర్స్ మీటింగ్స్, విద్యార్థుల ప్రగతి నివేదిక కార్యక్రమాలను పురస్కరించుకొని ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఎవరిపై ఆధారపడకుండా జీవిస్తారని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా, వారికి వివిధ అంశాల్లో నైపుణ్యాలు పెరిగేలా తల్లిదండ్రులు శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయంలో చదివి ఇంటర్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. అనంతరం అధికారులు గురుకుల విద్యాలయంలోని విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు గ్రామ సర్పంచ్ సునీతమ్మ, ఉప సర్పంచ్ అబ్దుల్, డీసిఓ అనిలా కుమారి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దిశ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 23జిల్లాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఈనెల 24వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటలకు జరగనున్న ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధ్యక్షత వహించనున్నారుకేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న పలు అభివృద్ధి పథకాల పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, ఉపాధి హామీ, సామాజిక భద్రత, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించిన పథకాల అమలుపై సమీక్ష జరగనుంది.అదేవిధంగా జిల్లాలో అమలవుతున్న పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపైఎంపీ, అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించనున్నారు. పథకాల అమలులో పారదర్శకత, సమన్వయంపెంపొందించేందుకు అవసరమైన చర్యలను సూచించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

# ఆదిలాబాద్‌లో కళా అకాడమీ' ప్రారంభోత్సవం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం స్థానిక టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కళా అకాడమీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ అకాడమీలో గ్రాఫిక్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు, యువతలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాల అవసరం ఎంతైనా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అకాడమీ నిర్వాహకుల చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోషన్ కేంద్రే, గణేష్ కేంద్రే, వైష్ణవి, ఇతర ప్రముఖులు, ఫ్యాకల్టీలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి ప్రతి ఒక్కరికి ఆదర్శం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)అసాధ్యం అనుకున్న గంగమ్మను భూమండలంకు తీసుకొచ్చి సకల జీవరాశులకు నీటిని అందించిన భగీరథ మహర్షి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తారని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి వద్ద మహర్షి చిత్రపటానికి అధికారులు, సగర సంఘం నేతలు పూలమాలలు వేసి, పూజలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహర్షులు అంటేనే గొప్ప వ్యక్తులని, అందులోనూ భగీరథ మహర్షి తన తపోశక్తితో సాధించిన విజయం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎవరైనా ఏదైనా ప్రయత్నం చేసేటప్పుడు విజయం వరించకుంటే భగీరథ మహర్షిని తలుచుకోమని పెద్దలు చెబుతుంటారని, దాంతో విజయం సాధించే వరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలన్న అర్థం వస్తుందన్నారు. ఇలాంటి గొప్ప వాళ్ళు చూపిన మార్గం, చేసిన సమాజ సేవ గుర్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఏటా అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహర్షి గొప్పతనం గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, డీఈవో విజయలక్ష్మి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, సగర సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులశీదరికీ అక్రిడిటేషన్ లు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తామన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయడానికి ప్రతిపాదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు .ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాశీ రాశీచందర్, మెందు రవీందర్, దొంతు నవీన్, బో డిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.

# భైంసా ప్రజావాణి నేడు నిర్వహణ: జిల్లా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరిస్తారు

నిర్మల్ :ఏప్రిల్ 23:విజన్ ఆంధ్రఅనివార్య కారణాల వల్ల గతంలో వాయిదా పడిన భైంసా ప్రజావాణి కార్యక్రమం నేడు ఏప్రిల్ 24న భైంసా క్యాంపు కార్యాలయంలో యథావిధిగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించనున్నారు.గతంలో ఈ కార్యక్రమం బుధవారం జరగాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది.ప్రజావాణికి హాజరుకావాలనుకునే ఫిర్యాదుదారులు ఈ మార్పును గమనించి, కార్యక్రమానికి హాజరుకావాలని అధికారులు సూచించారు

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



నిజామాబాద్, ఏప్రిల్ 23 :(విజన్ ఆంధ్ర )జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజ హితం కోసం భగీరథ మహర్షి చేసిన కృషి గురించి, పురాణ ఇతిహాసాలలో భగీరథుని ప్రాశస్త్యంను గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నర్సయ్య, సహాయ అధికారి సుజయ్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలీ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశం నిర్వహించి, అజెండా అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలనీ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న 4 శాతం రిజర్వేషన్లను అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగులకు అవసరమైన పింఛన్లు, యు.డి. ఐ .డి.కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులకు స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు, దుకాణాల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అడ్డంకులు లేని వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి, వారికి సెర్ప్, మెప్మా ద్వారా ఆర్థిక చేయూతనివ్వాలని తెలిపారు. అంత్యోదయ కార్డుల జారీ, బస్సు, రైలు ప్రయాణ రాయితీలు, ఉపాధి హామీ పథకం పనుల్లో దివ్యాంగులకు కల్పించాల్సిన సౌకర్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మునిసిపల్ కమీషనర్ రాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి సునీత, ఈడి మనోహర్, డిఏండబ్లుఓ కలీం, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డిసిఎస్ఓ నందిని, మెప్మా డిఏంసి శ్రీనివాస్, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

### స్మార్ట్ ఫోన్ కు అలవాటుపడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దు

### పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, ఏప్రిల్ 23 :(విజన్ ఆంధ్ర) వేసవి సెలవులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. సెలవులను ఉల్లాసంగా గడుపుతూ, ఇష్టమైన రంగంలో ప్రతిభను మరింతగా మెరుగుపర్చుకునేలా కృషి చేయాలని హితవు పలికారు. డిచ్పల్లి మండలం సుద్దపల్లిలో గల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. నేటి నుండి వేసవి సెలవులు లభించగా, సెలవులలో ఏం చేస్తారని విద్యార్థులను వారి ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. స్విమ్మింగ్, కరాటే, డ్యాన్స్, సంగీతం వంటి వాటిలో తమ అభిరుచికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వీలైతే చారిత్రక ప్రదేశాలను సందర్శించాలని అన్నారు. సెలవులను వృథా చేసుకోవద్దని, స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని, వారంలో అర గంటకు మించి పిల్లలు స్మార్ట్ ఫోన్ వినియోగించకుండా చూడాలన్నారు. బాలికల పట్ల వివక్షత చూపకుండా వారిని ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్ లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థినులకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ నళిని, తహసీల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాచారం వాసికి 'జాతీయ లైఫ్ సేవియర్' అవార్డు



పెన్ పహాడ్, ఏప్రిల్ 23( విజన్ ఆంధ్ర) అత్యవసర సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు ఆపద్బాంధవుడిలా మారి, ప్రాణాలను కాపాడటంలో విశిష్ట సేవలు అందిస్తున్న చిత్రం రవికి జాతీయ స్థాయి గుర్తింపు లభించడం గర్వకారణం. తెలంగాణ 108 అంబులెన్స్ సేవల్లో అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడిగా ఆయన చూపుతున్న అంకితభావం ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది. హైదరాబాద్‌లోని మేడ్చల్ జిల్లా, కండ్లకోయ వద్ద గల జీవీకే ఈఎంఆర్ఐ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, సంస్థ ఉన్నతాధికారుల చేతుల మీదుగా చిత్రం రవి ఈ ప్రతిష్టాత్మక 'జాతీయ లైఫ్ సేవియర్' అవార్డును,ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన అసాధారణ సమయస్ఫూర్తిని, నిస్వార్థ సేవలను అధికారులు ఈ సందర్భంగా వేనోళ్ల కొనియాడారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన త్రైమాసిక సమీక్షలో 108 సేవల్లో నిరంతరం శ్రమించే కార్యకర్తకు ఈ స్థాయి గౌరవం దక్కడం విశేషం. కేవలం ఉద్యోగ బాధ్యతగానే కాకుండా, మానవత్వంతో ప్రాణాలు నిలబెడుతున్న చిత్రం రవి సేవలు అభినందనీయం. జాతీయ స్థాయిలో ఈ పురస్కారం పొందిన ఆయనకు తోటి సిబ్బంది, ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# వృద్ధాశ్రమం నిర్వహణను మెరుగుపర్చాలి



నిజామాబాద్, ఏప్రిల్ 23 : ( జన్ ఆంధ్ర)ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డిచ్పల్లి మండలం రాంపూర్ లో కొనసాగుతున్న వృద్ధాశ్రమాన్ని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. వృద్ధాశ్రమంలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. వృద్ధులు విశ్రాంతి తీసుకునే గదులలో వసతులు గమనించిన కలెక్టర్, కూలర్లు, టెలివిజన్ వంటి సదుపాయాలు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే వాటిని సమకూర్చాలని రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులను ఆదేశించారు. ఆశ్రమం చుట్టూ ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించాలని స్థానిక అధికారులకు సూచించారు. కిచెన్ లో ఆహార పదార్థాలు, వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. కాలపరిమితి ముగిసిన పలు సరుకులు ఉండడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమం నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని నిర్వాహకుల పనితీరుపై అసంతృప్తి వెలిబుచ్చారు. ఆశ్రమంలో ఉండే అనాథ వృద్ధులను తమ సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ, చక్కగా వారి ఆలనాపాలన చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామ్ కే వాస్తే అన్నట్టు కాకుండా వృద్ధుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని హితవు పలికారు. వృద్ధులకు అల్పాహారం, భోజనం అందించే విషయంలోనూ తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన మోతాదులో పౌష్టికాహారం అందించాలని సూచించారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో ఎంతమాత్రం రాజీ పడకూడదని అన్నారు. అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలన్నారు. తాను త్వరలోనే మళ్లీ ఆశ్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, నిర్వహణ తీరులో మార్పు కనిపించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు స్పష్టం చేశారు. అన్ని సదుపాయాలు, వసతులు అందుబాటులో ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి పద్మ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి బుస్స ఆంజనేయులు, డిచ్ పల్లి తహసీల్దార్ సతీష్, ఆర్.ఐ ప్రభు తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రెడ్ క్రాస్ పాలకవర్గం

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)రెడ్ క్రాస్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు : చాహత్ బాజపాయి ని గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు పాలకవర్గం కలిసి రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ప్రారంభం, డైనింగ్ హాల్ భూమి పూజ, రెడ్ క్రాస్ డే కార్యక్రమాలకు పాల్గొనవలసిందిగా ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్: డా. పి. విజయ్ చందర్ రెడ్డి, కోశాధికారి: బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణ రెడ్డి పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

### కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీల దుష్ప్రచారాన్ని తిప్పికొడతం బాల్కొండ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకులు



నిజామాబాద్ ఏప్రిల్ 23: ( విజన్ ఆంధ్ర ) కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు హరీష్ రావు పై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గట్టి చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.వేల్పూర్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగంపేట్ శేఖర్ రెడ్డి మాజీ డీసీసీబీ డైరెక్టర్, రాజా పూర్ణనందం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడారు.గత రెండున్నర సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఈ తీర్పు పూర్తిగా ఖండించిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ ప్రజలకు, రైతులకు అసలు నిజం తెలిసిందని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు మొత్తం అయినా ఖర్చు సుమారు రూ. 94 వేల కోట్లు అయితే , లక్ష కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేయడం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఒక్క మెడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు అని అందులో 21 పంపు హౌజ్ లు, 15 సబ్ స్టేషన్ లు, రూజర్వాయర్లు, వందల కి. మీ సొరంగాలు, వేల కి. మీ కేనాల్స్, పిల్లకాలువలు, విజయవంతంగా నిర్మించారని గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగానే ఎస్ ఆర్ ఎస్ పి పునరుజీవం కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ప్రాజెక్ట్ నిర్మించారని అన్నారు.ఈ ప్రాజెక్టు వల్లనే ఇటీవల జనవరి, ఫిబ్రవరి నెలల్లో కాకతీయ కాలువ, వరద కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిన సందర్భంలో బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడగలిగామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో రివర్స్ పంపింగ్ ద్వారా రైతులకు నీరు అందించగలిగామని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన రివర్స్ పంపింగ్ లేకుంటే వరద కాలువకు నీళ్లు ఎక్కడ నుండి వచ్చేవో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పగలిగుతారా అని ప్రశ్నించారు.కేవలం కేసీఆర్ ని బద్నాం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగం చేస్తోందని విమర్శించారు. మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినప్పటికీ, వాటిని మరమ్మతు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్, బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నాయని విమర్శించారు.ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు తిరస్కరించడంతో, కేసీఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైందని తెలిపారు. ఈ తీర్పును తెలంగాణ రైతాంగ విజయంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రాబోయే రోజుల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లెడ ఏలియా, రేగుల్లా రాములు, సత్యం,దయాకర్,రవి,సుంకరి రాములు,మోహన్ దాస్ ,అశోక్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు ఒకటే

## రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్లాలి

### పీసీ ఘోష్ కమిషన్ పేరుతో కాలయాపన..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...



నిజామాబాద్ ఫిబ్రవరి23 : (విజన్ ఆంధ్ర )కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో రెండు ఒకటేనని స్పష్టమైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పిసి గోష్ కమిషన్ పేరుతో రెండేళ్లపాటు కాలయాపన చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావును, కేటీఆర్ ను అరెస్ట్ చేస్తామని ప్రకటించిందన్నారు. కానీ ఇప్పటి వాకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యవహారంలో లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని స్వయంగా కాంగ్రెస్ ఆరోపించి, ఇప్పుడేమో కోర్టులో 9 వేల కోట్లు అవినీతి జరిగిందంటూ పిటిషన్ వేయడం వెనక ఆంతర్యం ఏమిటో తెలపాలన్నారు. అవినీతి పరులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని చట్టపరంగా కోర్టు ముందు సమర్థవంతంగా ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీబీఐ దర్యాప్తుకు కేంద్రానికి లేఖ రాయాలన్నారు. అలాగే హై కోర్టు స్టే ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు లో అప్పీల్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు. అర్బన్ లో పరిస్థితి కూడా దారుణంగా ఉందన్నారు. సిడీపీ ఫండ్ లేక పనులు ముందుకు సాగడం లేదన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇందూరుకు వచ్చిన ప్రతిసారి అభివృద్ధి అంటారు, కానీ నియోజకవర్గ ప్రజలకు ఏమీ చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు దోచుకోవడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు. అలాగే మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం దారుణమన్నారు. సమావేశంలో ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, మల్కాయి మహేందర్, సీనియర్ నాయకులు న్యాలం రాజు, ఇప్పకాయల కిషోర్, సత్యపాల్, పుట్ట వీరేందర్, మండల అధ్యక్షుడు పడాల భూపతి, పిల్లి శ్రీకాంత్, అమంద్ విజయ్, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 23,(విజన్ ఆంధ్రా); కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం, భగీరథ మహర్షి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పలువురు అధికారులు, నాయకులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ, మహర్షి భగీరథ మహర్షి గొప్పతనం, విశేషాలను వివరించారుఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం రామ్ గోపాల్, పలువురు సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 23,(విజన్ ఆంధ్రా); ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్ గ్రామీణ మండలం, డ్యాంగాపూర్ ప్రభుత్వ బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల, పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ కు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలోని సరస్వతి అమ్మవారి విగ్రహానికి కలెక్టర్, అధికారులు, పోషకులు కలిసి పూజలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. పోషకులు, తల్లిదండ్రుల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశాల వల్లనే పాఠశాల ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల ప్రగతి వివరాలు కూడా ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులకు తెలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలవడం వల్ల పాఠశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్థులు అందరూ సెలవులు ముగియగానే సమయానికి పాఠశాలకు రావాలని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో చొరవ చూపాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రహరీ గోడ సమస్య తొలగిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల నీటి సౌకర్యానికై బోరు వేస్తామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు అన్ని నైపుణ్యాలు, అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లలందరూ చదువులు, ఆటల్లో అద్భుత ప్రతిభ చాటుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు వార్షిక ప్రగతి నివేదికలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన, క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, బహుమతులు, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్ లు నవీన్, హరీష్, ఇతర అధికారులు, విద్యార్థుల పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) మహర్షి భగిరథుడు కఠినమైన దీక్షను చేసి గంగాను భూమిపైకి తీసుకువచ్చారని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి భగిరథుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో భగిరథుని చిత్రపటానికి అడిషనల్ కలెక్టర్ చిత్రు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ తో కలిసి పూలామలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ......భగిరథుడు ఇక్ష్వాకు వంశానికి చెందిన పవిత్ర పురాన రాజు అని తన పూర్వికులైన సాగరపుత్రుల ఆత్మలకు మోక్షం ప్రసాదించడానికి ఆకాశం నుండి గంగను భూమికి తీసుకువచ్చేలా కఠోర తపస్సు చేశారని గుర్తు చేశారు. అప్పుడే తమ పూర్తికుల ఆత్మ శాంతించిందని భగిరథుడు నమ్మడని తెలిపారు. మన లక్ష్యాన్ని చేరేందుకు ఎన్నో కష్టాలు ఎదురవుతాయని వాటిని అదిగమించి లక్ష్యంవైపు పయనమవ్వాలన్నారు. దానికి భగిరథుడి కఠోర తప్పును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ వర్ణ, సగర కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027కు సర్వం సిద్ధం: గాజులరామారంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభం

## 307 మంది ఎన్యుమరేటర్లు, 52 మంది సూపర్‌వైజర్లతో భారీ కసరత్తు

## పారదర్శకంగా డేటా సేకరణ జరగాలి: సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్

గాజులరామారం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచే 'జనగణన-2027' ప్రక్రియను గాజులరామారం సర్కిల్ పరిధిలో అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక తత్వ గ్లోబల్ స్కూల్‌లో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. అంకితభావంతో పనిచేయాలిఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, జనగణన



అనేది కేవలం అంకెల సేకరణ మాత్రమే కాదని, ఇది భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు పునాది అని పేర్కొన్నారు. ఈ భారీ బాధ్యతను నిర్వర్తించేందుకు:307 మంది ఎన్యుమరేటర్లు, 52 మంది సూపర్‌వైజర్లకు, 6 గురు ఫీల్డ్ ట్రైనర్ల ద్వారా సమగ్ర శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదని, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా సందర్శించి సమాచారాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ పద్ధతిలో డేటా నమోదుమారుతున్న కాలానికి అనుగుణంగా ఈసారి గణన ప్రక్రియలో ఆధునిక సాంకేతికతను జోడించినట్లు ఆయన తెలిపారు. శిక్షణలో భాగంగా సిబ్బందికి ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు: ఈ సందర్భంగా డేటా సేకరణ మెళకువలు: ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించే విధానం. డిజిటలైజేషన్: సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం. ఫీల్డ్ వెరిఫికేషన్: క్షేత్రస్థాయిలో సమాచారాన్ని పునఃపరిశీలించి లోపాలు సరిదిద్దడంప్రజల సహకారం అవసరంప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని శ్రీపాద రామేశ్వర్ విజ్ఞప్తి చేశారు. తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ఎటువంటి సంకోచం లేకుండా ఖచ్చితమైన వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు, శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో గణన సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




సూర్యాపేట ఏప్రిల్ 23:(విజన్ ఆంధ్ర)అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా మీడియా అక్రెడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి. ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు

# డాక్టర్.బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ అవార్డును అందుకున్న కాంబ్లే విజయ్ కుమార్..

**14 సంవత్సరాలనుండి విద్యారంగానికి చేసిన విశిష్ట కృషి కి గుర్తింపు.**

**వందలాది విద్యార్థులకు గురుకుల బాట పట్టింపు ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యల గురించి నిరంతరం పోరాటం.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర) డావ బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ అవార్డు – 2026 సంవత్సరమునకు గాను బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ ను కమిటివారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానా కేంద్రం లో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ... ఎస్.సి., ఎస్.టి., బి.సి. & మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద



సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. బహుజన సాహిత్య అడాడమి 9వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ సందర్భంగ ఈ అవార్డును కాంబ్లే విజయ్ కుమార్ అందుకున్నారు. తెలంగాణలోని 31 జిల్లాల నుండి సుమారుగా 300 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్కి హాజరయ్యారని అయన తెలియజేశారు. ఈ ఆవార్డ్ కార్యక్రమం లో పాల్గొన్నవారిలో... ముఖ్య అతిథి దేశాల భూపాల్ ఆర్టిఐ కమిషనర్ తెలంగాణ ప్రభుత్వం, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటి మెంబర్ బాదే వెంకటేశం పాల్గొన్నారు.

# అసాధ్యమైన పనిని సాధించడానికి నిదర్శనం "భగీరథుడు"

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23,(విజన్ ఆంధ్ర )నిరంతర ప్రయత్నం, అంకితభావం ఉంటే అసాధ్యమైన పనిని సాధించవచ్చు అని చూపిన మహనీయుడు భగీరధుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కష్టతరమైన పనిని సాధించడానికి భగీరథ మహర్షిని స్ఫూర్తిగా చూపిస్తామని, తరాలు మారిన భగీరధుడు సాధించిన విజయాన్ని స్మరిస్తూ ఉంటామని తెలిపారు. తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు ఎంత కాలమైనా అంకితభావంతో ప్రయత్నించాలని, భగీరధుడు ఆచరించి చూపారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చార్ దాం యాత్రకు వెళ్లే యత్రికులు ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



భూపాలపల్లి జిల్లా ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 23 చార్ దాంయాత్రకు వెళ్లే యాత్రికులు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చార్ధామ్ యాత్రలోని పుణ్యక్షేత్రాలు సముద్ర మట్టానికి 2700 మీటర్లకు పైబడిన హిమాలయ ప్రాంతాలలో ఉన్నందున, అక్కడి తీవ్ర చలి, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, తక్కువ గాలి పీడనం వంటి పరిస్థితులు యాత్రికుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. యాత్రకు ముందు యాత్రికులు తప్పనిసరిగా శారీరకంగా మరియు వైద్యపరంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా 55 సంవత్సరాల పైబడిన వారు, గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బసం, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్న వారు వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహా మేరకు మాత్రమే యాత్రకు వెళ్లాలని తెలిపారు. యాత్ర సమయంలో వెచ్చని దుస్తులు, వర్షపు రక్షణ సామగ్రి, అవసరమైన మందులు, పల్స్ ఆక్సిమీటర్, థర్మామీటర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరికరాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. రోజుకు కనీసం 2 లీటర్ల నీరు త్రాగడం, పోషకాహారం తీసుకోవడం, శ్వాస వ్యాయామాలు చేయడం అవసరమని తెలిపారు. యాత్రలో ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మైకం, వాంతులు, అధిక చలి వంటి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. యాత్ర మార్గంలో ఏర్పాటు చేసిన వైద్య సహాయ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, అధిక బరువు ఉన్నవారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. యాత్ర సమయంలో మద్యం, ధూమపానం, నిద్ర మాత్రలు, అధిక కాఫీన్ పానీయాలు తీసుకోవడం నివారించాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 104 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. యాత్రికుల భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అందరూ మార్గదర్శకాలను పాటించి సురక్షితంగా యాత్రను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 23)పిల్లల చదువు పై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకున్నప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల జోగిపేట (బాలికలు)లో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తమ సూచనలు, సలహాలు అందించాలని, సమస్యలు ఉన్నపక్షంలో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమస్యలను స్వీకరించి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంపొందించేందుకు హాస్టల్‌లో ప్రతిరోజు ఒక గంటపాటు ఇంగ్లీష్‌లోనే మాట్లాడే విధానాన్ని అమలు చేయాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు, ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తోందని, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరై, పిల్లలతో కలిసి ఒక పూట భోజనం చేసేలా అన్ని వసతి గృహాలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో పెరుగుతున్న మానసిక, భావోద్వేగ సమస్యలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి వారికి మానసికధైర్యం అందించాలని సూచించారు. విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న సబ్జెక్టులను ఎంపిక చేసుకుని, తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి, సంక్షేమ వసతి గృహాలలో అందుతున్న నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 2025-26 విద్యాసంవత్సరంలో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ప్రిన్సిపాల్ రజని, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్రవంతి, డిప్యూటీ వార్డెన్ జ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోష్ కమీషన్ పై హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు

సూర్యాపేట ఏప్రిల్ 23:(విజన్ ఆంధ్ర)కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వేసిన ఘోష్ కమీషన్ చెల్లదని ఇది రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న కమీషన్ అని కేసీఆర్, హరీష్ రావులపై చేసిన ఆరోపణలు చెల్లవని హైకోర్టు తీర్పు ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్రెడ్డి ఏ ఒక్క మాట కూడా సరిగా మాట్లాడడని నేడు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సెక్షన్ 80, 8బి ప్రకారం చట్ట విరుద్ధంగా కేసీఆర్, హరీష్ రావులపై నిందారోపణలు చేయడం తగదని హైకోర్టు తీర్పు చెప్పడం జరిగిందన్నారు. రేవంత్రెడ్డి, నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన మాటలు తప్పుడు మాటలని ఈ తీర్పుతో తేలి పోయిందని పీసీసీ రూపొందించిన ఈ ఘోష్ కమీషన్ కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి లేని పోని ఆరోపణలు చేశారన్నారు. కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ కాదని 210 కి.మీ సోరంగం, బ్యారేజ్లు, లిఫ్టులు, కెనాల్స్ కాళేశ్వరంలో బాగమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంకు ఖర్చు అయింది రూ



94 వేల కోట్లని వారే చెప్పి ఇప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందనడం సరి కాదన్నారు. అసలు మేడిగడ్డ నిర్మాణానికి అయింది రూ. 3800ల కోట్లని అక్కడ ఒక పిల్లర్ కూలితే దాన్ని ఏ డీఇ కి అప్పగించిన పది రోజుల్లో రిపేరు చేసేవారని దాన్ని కూల్చీ చూపించి కాళేశ్వరం కూలింది ఇది కూళేశ్వరం అని చెప్పి కాళేశ్వరాన్ని నీట ముంచే ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందన్నారు. నేడు మెదక్, మహబూబ్నగర్ జిల్లాలకు కాళేశ్వరం ద్వారా నీరు అందినదని ఒక్క సూర్యాపేట జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాల్లో రైతులు 9కార్ల పంటను పండించారన్నారు. ఈ రెండేళ్ళ నుంచి కాళేశ్వరం నీళ్లొస్తే కేసీఆర్ గుర్తొస్తడని కేసీఆర్ జనవాళ్ళు లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా యల్లంపల్లి నుంచి నీళ్ళు ఇచ్చే అవకాశం ఉందని అయినా పట్టించుకునే పాపాన పోవడం లేదన్నారు. ఇవాళ యాసంగి, వానాకాలం పంటలకు నీటి కొరత లేకుండా రెండు పిల్లర్లను బాగు చేసి వెంటనే కాళేశ్వరం నీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. కేసీఆర్ పై కక్షతో కాళేశ్వరంను అగం చేసే పరిస్థితి ఉందని కోర్టు తీర్పుతో న్యాయపరమైన వివరాలను దుష్టిలో ఉంచుకొని కాళేశ్వరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచే ప్రయత్నం చేసిందని తేట తెల్లమైందన్నారు. ఇప్పటికైనా రైతులపై ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే కాళేశ్వరం ను రిపేరు చేయించి నీరు ఇవ్వాలని లేని పక్షంలో లక్షల ఎకరాల్లో రైతులను సమీకరించి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఎంతకైనా తెగించి పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ ఈద ప్రవీణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, నాయకులు బండారు రాజా, బొమ్మగాని శ్రీనివాస్, తూడి నరసింహారావు, బెల్లంకొండ యాదగిరి, కోడి సైదులు, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, అమరవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రల కాంగ్రెస్ కు హైకోర్టు తీర్పు చెంపపెట్టు

## పటాపంచలైన కాంగ్రెస్ కుట్రలు

## స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



గద్వాల ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)గద్వాల పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హనుమంతు నాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వేసిన కమిషన్ పై హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ కుట్రపూరితంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు కొట్టివేస్తూ తీర్పునివ్వడం హర్షనీయమన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కారణజన్ముడైన కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ చేసిన కుట్రలు గడప గడపకు మరోసారి తేటతెల్లం అయ్యాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో రాజకీయ కురూపిగా మిగిలిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం' సంకల్పం పల్లెల్లో వికాసం

## రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కృషి

ఖమ్మం, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర)జిల్లాలో పల్లె సీమలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (MGNREGS) 2025-26 నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కోసం విశేష కృషి చేస్తున్నారు. రూ. 8.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో 199 పనులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేస్తున్నారు. లిసింగరేణి మండలానికి సింహభాగంఈ నిధుల కేటాయింపులో ఎంపీ రఘురాం రెడ్డి సింగరేణి (కారేపల్లి) మండలానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ ఒక్క మండలానికే రూ. 152.50 లక్షల నిధులను కేటాయించారు. ఇక్కడ మొత్తం 34 అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ఆయన భారీగా నిధులు వెచ్చించారు. ిమండలాల వారీగా నిధులు, పనుల వివరాలు ఇలాజిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధికి సమానంగా నిధులు పంపిణీ చేస్తూ ఎంపీ చొరవ చూపారు. తల్లాడ మండలానికి రూ. 95 లక్షలు (23 పనులు), బోనకల్ మండలానికి రూ. 78.50 లక్షలు (18 పనులు), కల్లూరుకు రూ. 58.50 లక్షలు (15 పనులు), ముదిగొండకు రూ. 53.50 లక్షలు (12 పనులు), చింతకాని మండలానికి రూ. 50 లక్షలు (13 పనులు) మంజూరు చేశారు. అలాగే రఘునాథపాలెం మండలానికి రూ. 42 లక్షలు (9 పనులు), వైరాకు రూ. 40.50 లక్షలు (11 పనులు), కొణిజర్లకు రూ. 35 లక్షలు (10 పనులు), మధిరకు రూ. 22.50 లక్షలు (6 పనులు), సత్తుపల్లికి రూ. 22 లక్షలు (7 పనులు) కేటాయించారు. వీటితో పాటు ఎన్కూరుకు రూ. 16 లక్షలు (4 పనులు), వేంసూరుకు రూ. 15 లక్షలు (4 పనులు), తిరుమలాయపాలెం మండలానికి రూ. 13 లక్షలు (3 పనులు), ఎర్రుపాలెంకు రూ. 12.50 లక్షలు (3 పనులు), ఖమ్మం రూరల్‌కు రూ. 10 లక్షలు (2 పనులు), పెనుబల్లి మండలానికి రూ. 9.50 లక్షల (2 పనులు) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. లిరూ. 1.50 కోట్లతో పాలేరు నియోజకవర్గంలోఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు సంబంధించి రూ. 1,00,50,000నిధులతో మాలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టగా..అభివృద్ధి పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి. లి నిరంతరం పర్యవేక్షించాలంటూ.. ఉన్నతాధికారులకు ఎంపీ ఆదేశాలుమంజూరైన 199 పనుల్లో ఇప్పటికే 157 పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ప్రస్తుతం 43 పనులు శరవేగంగా పురోగతిలో ఉండగా, 51 పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పనులు పూర్తి కావాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది. ఎంపీ ప్రత్యేక కృషి పట్ల సర్పంచ్ లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మెపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ఇచ్చిన హామీ మేరకు నడుచుకోవాలి

## మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి డిమాండ్

నిజామాబాద్,ఏప్రిల్ 23: ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణలో 'మరో సకల జనుల సమ్మె' తప్పదని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కమిటీలతో ఇంకా ఎంతకాలం తమను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో అగ్రభాగా ఉన్న ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేయడానికి ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఒక్కసారి ఆర్టీసీ ప్రైవేట్‌పరమైతే ప్రజలకు భారం తప్పదని హెచ్చరించారు.

# కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి

**- సెక్రటేరియట్ ముట్టడి ఫలితమే కేకే కమిటీ నిర్మాణం**

**- రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు**



ఖమ్మం , ఏప్రిల్ 23 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఫలితమే ఈ కేకే కమిటీ నిర్మాణం . కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కొంతమందికి ప్రోత్సాహంగా మరి కొందరికి మానసిక క్షోభ గురి చేసే విధంగా ఉందని ఆ కమిటీకి కాలపరిమితి , చట్టబద్ధత ఉండాలని కమిటీని గుర్తించే విధానం కూడా ఏ బి సి గా గుర్తించి ఏ క్యాటగిరిలో సకల సమ్మే ఉద్యమంలో పాల్గొన్న వారిలో వికలాంగులు , ఉద్యమకారులు ఉండాలి , బి క్యాటగిరిలో జైలు జీవితం అనుభవించిన వాళ్లు , కేసులు ఉన్నా వాళ్లు , సి క్యాటగిరిలో బైండెవరు కేసులు , ఉద్యమ సంఘం నాయకులు , ఫోటో వీడియో క్లిప్పింగులు , ఆడియో వీడియో క్లిప్పింగులు బట్టి గుర్తించి జీవో రిలీజ్ చేయాలి . ఉద్యమకారులు అందరికి న్యాయం చెయ్యాలి . ఏసి రూములలో కూర్చుని మాట్లాడుకోవడం కాదు డైరెక్ట్ గా ఉద్యమ నేతలు దగ్గరికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేసి నికాసమైన ఉద్యమకారులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి . తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు , ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ , 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి . ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు 5% వారికి లేకపోతే వారి కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ , ఖమ్మం జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ లు వేశారు . ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం , వైస్ చైర్మన్ బచ్చల పద్మాచారి , వర్కింగ్ చైర్మన్ బత్తినీ మధు గౌడ్ , కోఆర్డినేటర్ గా కోడిరెక్కఉమాశంకర్ ,కో చైర్మన్ గా లింగన బోయిన సతీష్ ,బాలిని భాస్కర్ రెడ్డి , బొబ్బిలి భరత్ చంద్ర , బురాన్ , ఆసిఫ్ , మోత్కురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , కామన అనంత లక్ష్మి , నల్ల స్వరూప రెడ్డి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు .

# త్వరిత గతిన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి

**- అడిషనల్ సీఈవో వెంకటేశ్వర రెడ్డి,**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 23,( విజన్ ఆంధ్ర ప్రతినిధి):వాసం వెంకటేశ్వర్ రెడ్డి అడిషనల్ సిఈఓ, తెలంగాణ మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన (11) మంది సహాయ ఎన్నికల నమోదు అధికారుల ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ వో, సూపర్వైజర్లు, బి ఎల్ వో లతో సమీక్షా సమావేశం తూంకుంటలోని విశ్వ విశ్వాని కాలేజీలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో , అడిషనల్ సిఈఓ మాట్లాడుతూ, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటరులందరినీ 2002 ఓటరు జాబితాతో అనుసంధానించాలని సూచించారు. పట్టణ ప్రాంత నియోజక వర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా జరుగుతుందని, బి ఎల్ వో లు అందరూ ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల వివరాలు సేకరించి త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బి ఎల్ ఏ ల సహాయం తీసుకోవాలని, రెసిడెన్షియల్ కాలనీ వాసులతో సమావేశాలు నిర్వహించి అందరినీ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటర్లందరూ కూడా సహకరించి ఎస్ ఐ ఆర్, ప్రక్రియలో భాగంగా అందరూ మ్యాపింగ్ చేయించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, అడిషనల్ సీ ఈ వో, తెలంగాణ , ఎస్ రాజేష్ కుమార్, ఈ ఆర్ వో,అండ్ ఆర్డీవో కీసర, నలుగురు, డిప్యూటీ కమీషనర్లు, ఏడు మంది తహసీల్దారులు, బీ ఎల్ వో సూపర్వైజర్లు , పలువురు బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందిగా ఉందని, పాఠశాలకు స్కూల్ బస్సు కావాలని తల్లిదండ్రులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన ఆయన, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మెరుగుపరచాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే, దానికి అనుగుణంగా కొత్త బస్సును కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలోని కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్లతో మాట్లాడి ప్రయోగాల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలను పెంచేందుకు పాఠశాలకు ఇంకేవైనా అవసరాలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచిగా ఉందా మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం పెడుతున్నారా, అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన వంట సామాగ్రి లేదా ఇతర పరికరాల అవసరాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, విజయకుమారి, డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శంకరయ్య మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 'మంగళమై'ని ప్రారంభించిన రికాన్ ఆయిల్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ రికాన్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ప్రముఖ ప్రీమియం తినదగిన, దీప నూనెల తయారీదారు, తన ప్రసిద్ధ 'మంగళమై' దీపం, దియా నూనెను ఇప్పుడు జెప్టో, స్విగ్గీ ఇన్ మార్ట్, బిగ్ బాస్కెట్లలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక విస్తరణ, బ్రాండ్ యొక్క ప్రీమియం, ప్రజాదరణ పొందిన దీపం నూనెలను హైదరాబాద్, పూణే, ముంబై, నవీముంబై, నాగ్పూర్, విశాఖపట్టణం, గురుగ్రామ్, విజయవాడ, అహ్మదాబాద్, రాయ్ పూర్, వడోదర, సూరత్, నోయిడా, ఢిల్లీలోని వినియోగదారులకు మరింత చేరువ చేస్తూ, 'హర్ దిన్ మంగళమై' సంకల్పాన్ని సాకారం చేస్తుందని తెలిపారు.

# దుబ్బాకలో పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహాబియన్ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మున్సిపాలిటీ, దుబ్బాక రూరల్, మిరుదొడ్డి, భూంపల్లి-అక్బర్ పేట, తోగుట మండలాల శిక్షణ శిబిరాన్ని ఈరోజు దుబ్బాకలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం - నీల రవీందర్



రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర): ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం కోశాధికారి, ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు ఆ దిశగా అధికారిక జీవో జారీ చేయడం ఆనందదాయక మన్నారు. ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ: దశాబ్దాలుగా ఆర్యవైశ్యులు కోరుతున్న విన్నపాన్ని మన్నించి, అమ్మవారి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా గుర్తించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో సంతోషం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవించిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో అమ్మవారి జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో మరింత వైభవంగా జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు సీఎంకు చెంపపెట్టు లాంటిది**

**- పాత్రికేయుల సమావేశంలో కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 23(విజన్ఆంధ్ర) : కాళేశ్వరం ప్రాజెక్టుపై గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిదని ఆయన వెంటనే రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 94 వేల కోట్ల రూపాయలు ఖర్చయిన ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు జస్టిస్ గోస్ట్ కమిషన్ కాదది పీసీసీ ఏర్పాటు చేసిన కమిషన్ అని ఎద్దేవ చేశారు రెండేళ్ల క్రితం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపడితే రైతాంగం ఎంతో సంతోషపడే వారని అన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేశారని హైకోర్టు తీర్పు స్పష్టం చేసిందన్నారు.

# యశోద హాస్పిటల్ అద్భుతమైన శాస్త్ర చికిత్స

**- బ్లడ్ గ్రూప్ సరిపోకపోయినా కిడ్నీ మార్పిడి సాధ్యం**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 23 .కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలో వైద్యరంగం కొత్త దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా బ్లడ్ గ్రూప్ సరిపోకపోయినా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించడం ఇప్పుడు సాధ్యమైందని ప్రముఖ నెఫ్రాలజిస్టులు డాక్టర్ రాజశేఖర్ చక్రవర్తి, డాక్టర్ జశ్వంత్ చల్లా తెలిపారు. కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్ బ్రాంచ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ విషయాలను వెల్లడించారు. హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగం ఇప్పటివరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి అరుదైన మైలురాయిని సాధించిందని తెలిపారు. ప్రతి శస్త్రచికిత్స ఒక కుటుంబానికి కొత్త ఆశలు నింపిందని వారు పేర్కొన్నారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూప్ సరిపోవడం అవసరం అయినప్పటికీ, యశోద వైద్యబృందం ఆధునిక సాంకేతికతతో బ్లడ్ గ్రూప్ భిన్నంగా ఉన్న రోగులలో కూడా విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్‌లు నిర్వహించడం విశేషమని చెప్పారు. ప్రస్తుతం ఆ రోగులు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. వయస్సు కూడా కిడ్నీ మార్పిడికి అడ్డంకి కాదని వైద్యులు స్పష్టం చేశారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో కూడా సక్సెస్‌ఫుల్‌గా శస్త్రచికిత్సలు నిర్వహించి వారి జీవనకాలాన్ని మెరుగుపరచగలిగామని వెల్లడించారు. కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న వారికి డయాలసిస్ తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని, కిడ్నీ మార్పిడి ద్వారా జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని నిపుణులు సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో యశోద హాస్పిటల్స్ దేశంలోనే ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా ఎదుగుతోందని తెలిపారు.

# అయ్యర్పల్లి పీపీసీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 23 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ లింగంపేట మండలం అయ్యర్పల్లి గ్రామంలోని ఐకేపీ పీపీసీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి, కొనుగోలు కేంద్రంలో వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం, తేమ శాతం పరీక్ష, గన్నీ బ్యాగుల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వరి సేకరణకు సంబంధించిన సివిల్ సప్లైస్, మార్కెటింగ్, ఐకేపీ, పీఏసీఎస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ "రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలి" అని అధికారులను ఆదేశించారు. "కొనుగోలు చేసిన వెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం ప్రతి రోజు జరిగే కొనుగోళ్ల వివరాలను అదే రోజు ఓ పి ఎం ఎస్ ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. నమోదులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు" అని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

**- కలెక్టర్ బి. చంద్రశేఖర్**




నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 23,విజన్ ఆంధ్ర : పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోభగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. పనిలో అవరోధాలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చుని భగీరథ మహర్షిని ఉదాహరణగా చెబుతారని అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంఘశీ తరఫున పని కల్పిస్తామన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి,ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు,సగరం సంగం లోఅర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. అర్హులైన సగరులు పథకాల కోసం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని,జిల్లా స్థాయిలో పరిశీలించి,అర్హులకు ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిర్మాణరంగంలో పనిచేస్తున్న సగరులు,కార్మికులు లేబర్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే అనుకోని సంఘటనల సమయంలో సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. సగరశీ సంఘం తరఫున అర్హుల జాబితా అందిస్తే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సగర,బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవయ్య,సగరం సంగం అధ్యక్షులు రవికుమార్ సగర,రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సగర,జిల్లా కార్యదర్శి కరుణాకర్ సగర,తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ పి.డి.రాజ్ కుమార్,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్,బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది,జిల్లా సాగర సంగం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా సగర సంగం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# భగీరథ మహర్షి సంకల్పం నేటి తరానికి ఆదర్శం

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 23..శ్రీ సగర భగీరథ మహర్షి పట్టుదల, సంకల్పం నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఉన్నతాధికారులు సగర సంఘం నాయకులతో కలిసి భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సగర సంఘం నాయకులు మాట్లాడుతూ తాము అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని. ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. తమ కులస్తులు పూర్వకాలం నుంచి భవన నిర్మాణ రంగంలో కూలీలుగా పని చేస్తున్నారన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించి. ప్రస్తుతం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల బాధ్యత మాకే అప్పగించాలని విన్నవించారు. తమకు లేబర్ కార్డులు జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. మా సంఘ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలన్నారు. తమను బీసీ- డీ నుంచి బీసీ- ఏ లో చేర్చాలని విన్నవించారు. ఈ సందర్భంగా లికలెక్టర్‌లి మాట్లాడుతూ సగర కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తరఫున అందించే విద్య, స్కాలర్షిప్, విద్యాలయాల్లో సీట్లు, అందించే రుణాలపై సగర సంఘం నాయకులకు అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ను ఆదేశించారు. త్వరలో అధికారులు సంఘం సభ్యులతో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పై అవగాహన సమావేశం ఏర్పాటు చేస్తారని వివరించారు. లేబర్ కార్డుల జారీలో ఇబ్బందులు లేకుండా, లేబర్ కార్డుల ప్రయోజనాల అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పంచాయితీ రాజ్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తారని వివరించారు. అంతకుముందు కలెక్టర్ కు సగర సంఘం నాయకులు భగీరథ మహర్షి చిత్రపటం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జడ్పీ సీఈవో శ్రీనివాస్ , సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవుని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట రాజు, కోశాధికారి కుమారస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహక సభ్యులు జ్యోతి మల్లయ్య, హుజురాబాద్ అధ్యక్షులు యంజాల వాసు, నాయకులు కట్ట శ్రీనివాస్, గుంటి రాజయ్య, నులుబాల వేణుగోపాల్, గుంటి తిరుపతి, కురుమండ్ల మల్లయ్య, బోడిపల్లి కుమార, బోడిపల్లి భాగ్య, గుంతి ఈశ్వరమ్మ, కోమల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# భగీరథ మహర్షి సేవలు భారతీయ సంస్కృతిలో చిరస్మరణీయం

**-జిల్లా కలెక్టర్ కె.హరిత**




అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 23, : భగీరథ మహర్షి సేవలు భారతీయ సంస్కృతిలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, అన్ని చదువు చేసిన తపస్సు, కృషి, పట్టుదల అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులతో కలిసి భగీరథ మహర్షి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు పట్టుదలతో ప్రయత్నించాలని, సమాజ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయడంలో భగీరథ మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనంతరం జిల్లాలోని రైతుల నమోదు ప్రక్రియ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. జిల్లాలోని ప్రతి రైతు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రభుత్వం పథకాల ఫలాలు అర్హులైన రైతులకు అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పథకాల అమలులో పెండింగ్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు తన వివరాలు నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నదీమ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, అదనపు సంచాలకులు మనోహర్, ఉద్యానవన అధికారి నదీమ్ అహ్మద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# కొత్త అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 23.కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా డి. శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు రేరాలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను ఇటీవల కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గా నియమించింది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై పలు అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె. మహేశ్వర్‌తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ నరేందర్, రాజేష్, కాళీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశ గంగను భువికి తెచ్చిన ఘనుడు భగీరథుడు..




వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): తమ పూర్వీకుల పాపాలను కడిగి పుణ్యలోకాలకు పంపేందుకు కఠోర తపస్సుతో పరమశివుని మెప్పించి ఆకాశ గంగను భువికి రప్పించిన ఘనుడు భగీరథుడు అని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కొనియాడారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ ప్రాంగణంలో గురువారం రాజశ్రీ భగీరథ జయంతి కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భగీరథుడు అనుకున్నది సాధించిన మహా వ్యక్తి అని, ఎవరైనా లక్ష్యం కోసం ఎంతటి కష్టాన్నైనా లెక్కచేయకుండా అలుపెరుగని పోరాటం చేస్తే భగీరథ ప్రయత్నంగా పోల్చుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీపీఓ జయసుధ, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూసీనది పునరుజ్జీవమా..? టూరిజం ప్రాజెక్టా..?

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మూసీ నది మురుగు కాలువగా మారి, పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో నది పునరుజ్జీవనానికి ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు స్వాగతించదగ్గవే. అయితే, ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే, ఇది నదిశుద్ధి కంటే సుందరీకరణ, రియల్ ఎస్టేట్, పర్యాటక వ్యాపారీకరణకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా బఫర్‌జోన్ పేరుతో వేలాది పేద కుటుంబాలను నిరాశ్రయులను చేసే ప్రయత్నం ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాదిన్నరగా మూసీ పునరుద్ధరణపై ప్రకటనల వెల్లువే కనిపించింది. ఇటీవల నదికి ఇరువైపులా యాభై మీటర్ల వెడల్పును బఫర్‌జోన్ గా ప్రకటిస్తూ, సుమారు 3,279 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు, ఈ ప్రక్రియలో 10,017 ఇళ్లను తొలగించనున్నట్లు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. మూసీనదీ సంగమ ప్రాంతమైన లంగర్‌హౌస్‌లోని బాపుఘాట్ వద్ద 'గాంధీ సరోవర్' పేరిట 150 అడుగుల ఎత్తయిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి, త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. ఇది నది పరిరక్షణ కార్యక్రమమా, లేక భారీ టూరిజం ప్రాజెక్టునా? అనే సందేహం కలుగుతున్నది.

**ప్రక్షాళనకంటే సుందరీకరణకే ప్రాధాన్యతా?**

మూసీనదిని శుద్ధి చేసి, స్వచ్ఛమైన నీటిని ప్రవహింపజేస్తామని, వ్యవసాయానికి అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దిశగా గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించి, గండిపేట రిజర్వాయర్‌ను నింపి, నదిలో నిరంతరం నీటి ప్రవాహం ఉండేలా చూడటానికి రూ.7వేల కోట్లు కేటాయించి పనులు మొదలుపెట్టింది. అలాగే, మురుగునీటిని నదిలో కలవకుండా నిరోధించేందుకు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్నారు. ఈ చర్యలు నది ప్రక్షాళనకు అవసరమే.కానీ, ప్రభుత్వం ప్రస్తుతం దృష్టి సారించిన తీరు చూస్తే, నది శుద్ధి కంటే, నదీ తీరాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, పర్యాటక ప్రదేశాలను నిర్మించడం, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు బాటలు వేయడంపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్లు అనిపిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో గండిపేట



నుండి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవునా నదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి రూ.4,100 కోట్ల రుణం కూడా ఆమోదం పొందడంతో, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల నుండి లంగర్ హౌస్ బాపు ఘాట్ వరకు 'వి' ఆకారంలో 20 కిలోమీటర్లు మొదటి దశ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగానే బఫర్ జోన్ ఏర్పాటు, భూసేకరణ, ఇళ్ల తొలగింపు జరుగుతున్నాయి.

**బఫర్‌జోన్ పేరుతో పేదల తొలగింపు**

గతంలో 12 మీటర్లు, 30 మీటర్లుగా ఉన్న బఫర్‌జోన్ పరిధిని ఇప్పుడు యాభైమీటర్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యమేమిటి? దశాబ్దాలుగా, కొందరు ప్రభుత్వ అనుమతులతోనే నిర్మించుకున్న ఇళ్లను ఇప్పుడు అక్రమ నిర్మాణాలుగా ప్రకటించి తొలగించడం ఏ మేరకు సమర్థనీయం? నది ప్రవాహానికి, వరదలకు ఆటంకం కలిగించే నిర్మాణాల తొలగింపును సమర్థించవచ్చు. కానీ, ఎన్నడూ వరద ముంపుకు గురికాని ప్రాంతాల్లోని ఇళ్లను, కేవలం సుందరీకరణ, వాణిజ్య ప్రయోజనాల కోసం తొలగించడం పూర్తిగా అన్యాయం. ఇప్పటికే తమ సర్వేలో 2,166 ఇళ్లు నదీ గర్భంలోను, మరో 7,851 ఇళ్లు బఫర్ జోన్‌లోనూ ఉన్నాయని ప్రభుత్వమే గుర్తించింది. ఈ ఇళ్లను తొలగించడం అంటే పదివేల కుటుంబాలను వీధిన పడేయడమే.గత ఏడాది కొన్ని ప్రాంతాల్లో పేదలను బలవంతంగా తొలగించే ప్రయత్నం చేసి, తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిన సంగతి విదితమే. ఇప్పుడు మళ్లీ అదే తప్పు చేస్తోంది. ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా, మూసీనదిపై ఎక్స్‌ప్రెస్ హైవే ఈస్ట్ వెస్ట్ కారిడార్ నిర్మించే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉందనే ప్రచారం ఉంది. ఒకవేళ అదే జరిగితే మరింత మంది నిరాశ్రయులు కావాల్సి వస్తుంది.

**ప్రజాస్వామ్య విరుద్ధ నిర్ణయాలు**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) వచ్చిన తర్వాతే, దానిపై అసెంబ్లీలో చర్చించి, ప్రజాభిప్రాయం తీసుకుని ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. కానీ, డీపీఆర్ ఇంకా ప్రజల ముందుకు రాకముందే, దానిపై ఎలాంటి చర్చ జరగకముందే భూసేకరణ, ఇళ్ల తొలగింపు ప్రక్రియ మొదలుపెట్టడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య. గరిష్ట వరద ప్రవాహ మట్టం (మాగ్జిమమ్ ఫ్లడ్ లెవల్ –ఎంఎఫ్ఎల్)ఎంత? నది ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న నిర్మాణాలు ఏవి? వంటి ప్రాథమిక వివరాలను కూడా ప్రభుత్వం ఇంతవరకు బహిర్గతం చేయలేదు.

**గుజరాత్ మోడల్‌ను తెలంగాణలోనా?**

సబర్మతి నది అభివృద్ధి నమూనాను హైదరాబాద్‌లో అమలు చేసే ప్రయత్నం జరుగుతోంది. అక్కడ వేలాది పేదలను నదీ తీరం నుండి తరలించి, నదీ తీరాన్ని వాణిజ్య కేంద్రంగా మార్చిన విషయం తెలిసిందే. అదే బాటలో ఇక్కడా 'గాంధీ సరోవర్', 'రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్' పేర్లతో పేదలను నిరాశ్రయులను చేసి, ఆ భూమిని టూరిజం, ప్రయివేటు లాభాలకు అమ్మేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నది.మూసీ నది నిజమైన పునరుజ్జీవం అంటే దాని నీటిని శుద్ధి చేయడం, పారిశ్రామిక, గృహ మురుగునీటిని నదిలో కలవకుండా నిరోధించడం, వరదల నుండి ప్రజలను రక్షించేందుకు పటిష్టమైన ప్రహరీలు నిర్మించడం. ఇది పేదలను నిరాశ్రయులను చేసే ప్రక్రియ కాకూడదు. నది ప్రవాహానికి అడ్డంకి కాని నివాసాలను, ఆక్రమణలను తాకకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి. పూర్తి స్థాయి ప్రణాళిక, డీపీఆర్, ఎంఎఫ్ఎల్ వివరాలను వెంటనే బహిర్గతం చేసి, ప్రజలతో, ప్రత్యేకించి మూసీ పరిసర ప్రాంతాల్లో నివసించే వారితో విస్తృతంగా చర్చించాలి. బఫర్ జోన్ పేరుతో ఇళ్ల తొలగింపును తక్షణమే నిలిపివేయాలి. పేదలను నిరాశ్రయులను చేసే అభివృద్ధి నిజమైన అభివృద్ధి కాదు. హైదరాబాద్ నగర ప్రజలు, మొత్తం తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నది పర్యావరణ పరిరక్షణతో కూడిన, ప్రజల జీవనోపాధిని కాపాడే నిజమైన మూసీ పునరుజ్జీవం.

# గోవుల అక్రమ తరలింపుగుట్టును రట్టు చేసిన బజరంగ్దళ్ యువకులు

**- డీసీఎం,అలాగే మహేంద్ర వాహనాల్లో అత్యంత దారుణంగా తరలిస్తున్న 22 గోవులను**

**- చౌటాకూర్ మండలం తాడ్ దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద అర్ధరాత్రి పోలీసులు సహకారంతో వాహనాలను అడ్డుకొని గోవులను రక్షించారు.**

**- అనంతరం ఆ గోవులను జోగిపేట పట్టణంలోని శ్రీకృష్ణ గోశాలకు తరలించి సంరక్షిస్తున్నారు.**

చౌటకూర్ ఏప్రిల్ 23( విజన్ ఆంధ్ర) :- చౌటాకూర్ మండలం పరిధిలోని తాడ్ దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. నారాయణఖేడ్ వైపు నుండి ఒక డీసీఎం తోపాటు మహేంద్ర వాహనాల్లో గోవులను హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్నట్టు బజరంగ్దళ్ నాయకులకు సమాచారం అందడంతో బజరంగ్దళ్ సేనా యువకులు అలర్ట్ అయ్యారు. దీంతో గోవుల అక్రమ తరలింపు విషయాన్ని పోలీసులకు






అందించారు. ఈ క్రమంలో నాందేడ్ అకోలా 161 జాతీయ రహదారిపై నిఘా పెట్టారు. తాడ్ దాన్ పల్లి టోల్ గేట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక అనుమానాస్పద డీసీఎం,మహీంద్రా వాహనాలను ఆపి పరిశీలించారు.ఈ రెండు వాహనాల్లో 22 గోవులను తరలిస్తున్నట్టు బజరంగ్దళ్ నాయకులు గుర్తించారు. అందులో సదుపాయాలు లేకుండా, గోవులను సరైన ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఒకదానిపై ఒకటి కుక్కి క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.గోవులను కొనుగోలు చేసి ఈ రెండు వాహనాల్లో నారాయణఖేడ్ ప్రాంతం నుండి హైదరాబాద్ తరలిస్తున్నట్టు వీటికి సంబంధించిన ధ్రువ పత్రాలు ఉన్నట్టు కొనుగోలుదారులు పోలీసులకు వివరించారు. దీంతో బజరంగ్దళ్ నాయకులకు ,గోవుల తరలింపుదారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది.దీంతో పోలీసులు ఇరువురిని అడ్డుకున్నారు.అర్ధరాత్రి గోవుల తరలింపు పై పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని, సంబంధిత డీసీఎం,మహీంద్రా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో ఉన్న పశువులను రక్షించి జోగిపేటలోని శ్రీకృష్ణ గోశాలకు తరలించి తగిన సంరక్షణకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి వాహన డ్రైవర్, క్లీనర్ తోపాటు వాహన యజమాని పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పుల్కల్ ఎస్సై , సీఐ అనిల్ కుమార్ తెలిపారు.

## నేరడ గ్రామంలో వైభవంగా ధ్వజస్తంభ తిరునాళ్ల మహోత్సవము

చింతకాని, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని చింతకాని మండల కేంద్రంలోని నేరడ గ్రామంలో సర్పంచ్ దూసరి నేతాజీ ఆధ్వర్యంలో నూతన ధ్వజస్తంభ తిరునాళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు. వారు నూతన ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామానికి శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ, గ్రామ ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీకగా ఈ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించామని, గ్రామస్తుల సహకారంతోనే ఈ ఉత్సవం విజయవంతమైందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.



## మున్సిపల్ ఉద్యోగులు ఓటరు మ్యాపింగ్ చేసుకోవాలి

మల్కాజిగిరి, ఏప్రిల్ 23, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగులు, సిబ్బంది స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ని ముందుగా అందరూ వినియోగించు కోవాలని జోనల్ కమిషనర్ సంచిత గంగ్వార్ ఐఏఎస్ అన్నారు. గురువారం మల్కాజ్గిరి జోనల్ కార్యాలయంలో సర్ మ్యాపింగ్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిబ్బందిని ముందుగా అందరూ వినియోగించుకోవాలని, శుక్రవారం రేపు కూడా కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల సిబ్బంది తమ ఓటును 2025 ఓటరు జాబితాకు మ్యాపింగ్ చేయించుకోవాలని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటు హక్కు కోల్పోతారని హెచ్చరించారు. ముందుగా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి చేయిటలో ముఖ్య ఉద్దేశం ప్రజలకు త్వరగా వెళ్ళుచున్నదని సిబ్బంది అందరూ కూడా తమ తమ విధులు నిర్వహించే ప్రాంతాలలో 'సర్' పై ప్రజలకు అవగాహన కల్పిస్తారనే ముఖ్య ఉద్దేశంతో మొదటి ప్రాధాన్యతగా సిబ్బందికి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 25 వ తేది నుండి ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో కూడా ఈ కార్యక్రమం



నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రచార మాధ్యమాల ద్వారా పబ్లిక్ అడ్రస్ సిస్టం మైక్ ముఖా ముఖి ద్వారా అందరికీ ఈ విషయాన్ని తెలియజేస్తామని తెలిపారు. ప్రతివారు ఓటును తమ హక్కుగా భావించాలన్నారు. ఓటు ద్వారానే మీకు భారత పౌరునిగా గుర్తింపు కలుగుతుందని, అందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ ఓ శ్ దయానంద, శానిటరీ సూపర్వైజర్ చింతా శ్రీనివాస్, నిర్మల, శ్రీరాములు శ్రవణ్ బీఎల్ ఓలు గురుభూషణ్, అబ్దుల్, నర్సింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్**

వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులశీదరికీ అక్రిడిటేషన్ లు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వ వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026–2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తామన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వచ్చిన



దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయడానికి ప్రతిపాదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు .ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాశీ రాశీచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బో డిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.

## విశ్వ విద్యాలయాల తాత్కాలిక అధ్యాపకుల సమస్యలను తీర్చాలి

**- సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయంలో కార్యవర్గం ఏర్పాటు**

**- టిజిఆప్ట విశ్వ విద్యాలయం అధ్యక్షులుగా డా. సిహెచ్ చంద్రయ్య**

విజన్ ఆంధ్ర(23)హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వ విద్యాలయాలలో, తాత్కాలిక అధ్యాపకుల సంఘము టిజిఆప్ట అధ్వర్యంలో, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయంలో కార్యవర్గం ఏర్పాటు జరిగింది, ఈసందర్భంగా తాత్కాలిక అధ్యాపకులు మాట్లాడుతూ. వివిధ రకాలుగా పనిచేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వ విద్యాలయాలలో తాత్కాలిక అధ్యాపకుల ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని, అధ్యాపకులకు ఇచ్చిన మాట ప్రకారం సమస్యలు తీర్చాలని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఈ విషయాన్ని పెట్టిన సంగతిని ప్రభుత్వం గుర్తించి, అధ్యా పకునికి మాసానికి యాభై వేల జీత బత్యాలు ఇవ్వాలని, ఇంత వరకు టీజీఆప్ట చేసిన ప్రయత్నాలు ప్రభుత్వానికి



వివరిస్తు, అధ్యాపకుల సమిష్టి కృషి వల్లనే లక్ష్యం చేరుకొంటామని దిశానిర్దేశం చేశారు, అనంతరం సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయా టీజీఆప్ట ఎస్ పిఆర్ టియూ అధ్యక్షులుగా డా.సి హెచ్ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా డా.ఎం రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా డా.ఎన్ శ్రీనివాసన్, డా. షేక్ హసీన, డా.రవీందర్ నాయక్, డా.రాయల హరిచంద్ర, డా. మంచాల మహేశ్వర్ లతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రజా ప్రభుత్వంలో పరిపాలనా పరమైన అధికారులతో, ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించు కునేలా పనిచేయాలని టీజీఆప్ట రాష్ట్ర కార్యవర్గం సూచించింది

## వసతి గృహాలు, గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

**- కలెక్టర్ ఆశిష్ సంగవాన్**

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 23(విజన్ఆంధ్ర) : కామారెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల కార్యాచరణ రూపొందించామని తెలిపారు.మొదటి రోజు జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ లను మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.రెండవ రోజు వసతి గృహాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, ఆటల పోటీలు వంటి వివిధ రకములైన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో 5,009 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని కలెక్టర్



వెల్లడించారు.మూడవ రోజు వసతి గృహాలను ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి, కావలసిన మైనర్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. భవనాల లీకేజీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.నాలుగవ రోజుసంక్షేమ వారంలో జరగబోయే మిగతా కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, రోజువారీ నివేదికలను వెంట వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ హాస్టళ్లలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఇందులో ఎలాంటి అలసత్వం సహించబోమని కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్ స్పష్టం చేశారు.

## లింగంపేట గురుకుల పాఠశాలలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

**- విద్యార్థుల ప్రగతి పత్రాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 23 (విజన్ఆంధ్ర) : లింగంపేట మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలుర), లింగంపేట నందు 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థుల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహాత్మా జ్యోతిబాపూలే ఆశయ సాధనకు గురుకులాలు ఎంతో కృషి చేస్తున్నాయి. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు" అని అన్నారు."విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. పిల్లలపై నిరంతరం దృష్టి సారించి, వారి సందేహాలను నివృత్తి చేయాలి" అని సూచించారు."ప్రభుత్వం గురుకులాల ద్వారా అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి. మీరంతా కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని నా ఆకాంక్ష" అని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ అన్నారు.ప్రగతి పత్రాల ద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుసుకొని, మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎంపీడీఓ, ఆర్సీఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణనకు జిల్లా ప్రజలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**

ఆసిఫాబాద్‌ట( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 23, 2026: జిల్లాలో చేపడుతున్న జనగణన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జనగణన– 2027 కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో ం.ఎఏఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, జనగణలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

**- భగీరథుని కృషి స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 23(విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం మహర్షి భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి భగీరథుడు తన పట్టుదల, అకుంఠిత దీక్షతో గంగానదిని భువికి తెచ్చి లోక కల్యాణం చేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆయన కృషి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. "భగీరథుని వలె మనమందరం సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేయాలి. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది భగీరథుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.జల సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో భగీరథుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సగర పుత్రులకు ముక్తిని కలిగించడం కోసం తరతరాలుగా చేసిన తపస్సును కొనసాగించి విజయం సాధించిన భగీరథుని సంకల్పం అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఏ సి ఎల్ బి మధు మోహన్ . జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చక్రధర్ , పవన్, సునీత, అశ్వక్, జీవన్,శాంతయ్య తదితరులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.